JAYABHERIDAILY.COM

తెలుగు దినపత్రిక

ప్రభాత జయభేరి

ఎడిటర్ మోతె రఘు తిరుపతి రెడ్డి

ప్రజల పక్షాన అక్షర యజ్ఞం

మేడ్చల్ - మల్కాజిగిరి | శుక్రవారం 19-12-2025
Medchal - Malkajgiri | Friday 19-12-2025

jayabherinews

సంపుటి : 02 | సంచిక : 203 | పేజీలు : 8 | వెల : 5
Vol. 02 | Issue 203 | Pages : 8 | ₹: 5

విలేకర్లు కావలెను

మీకు జర్నలిజంలో ఆసక్తి ఉందా?
సమస్యల్ని ప్రశ్నించేందుకు సరైన అస్త్రం కోసం ఎదురు చూస్తున్నారా?
మీకు అవకాశం కల్పించేందుకు మేము సిద్ధంగా ఉన్నాం..!
ప్రభుత్వానికి ప్రజలకి మధ్య వారధిగా ఉంటూ..
డిజిటల్ మీడియా రంగంలో సరికొత్త హంగులతో మీ అరచేతిలో...
"జయభేరి" తెలుగు దినపత్రిక.. నీకో చక్కని వేదికగా నిలుస్తుంది...

9391 544 889
call me

jayabheripaper@gmail.com

రాష్ట్రంలో గ్రామ పంచాయతీ ఎన్నికలను ప్రశాంతమైన వాతావరణంలో, ప్రజాస్వామిక బద్ధంగా ఎక్కడా ఎలాంటి లోటుపాట్లు లేకుండా నిర్వహించినందుకు ఎన్నికల యంత్రాంగానికి, అధికారులకు ప్రభుత్వం తరఫున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందనలు తెలిపారు.

పంచాయితీ ఎన్నికల్లో అద్భుతమైన ఫలితాలు సాధించాం

- రెండు ఉప ఎన్నికల్లోనూ కాంగ్రెస్ స్పష్టమైన ఆధిక్యం సాధించింది: రేవంత్ రెడ్డి
- రాష్ట్రంలో 12,728 పంచాయతీలకు గాను 12,702 గ్రామ పంచాయతీలకు మూడు విడతల్లో ఎన్నికలు
- తమకు 7,527 గ్రామ పంచాయతీల్లో (66 శాతం) ప్రజలు అందించిన ఆశీర్వాదం
- లెక్క పక్కా.. 94 అసెంబ్లీ స్థానాల్లో 87 మా సొంతం
- పూర్తిగా స్వేచ్ఛాయుత, ప్రజాస్వామ్య వాతావరణంలో ఎన్నికలు జరిగాయి

✍ జయభేరి, హైదరాబాద్ డిసెంబర్ 18 :

గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ప్రజా ప్రభుత్వాన్ని ఆశీర్వదించినందుకు ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేశారు. బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లను సాధించడంపై శాసనసభ సమావేశాల్లో చర్చించి అన్ని పార్టీల అభిప్రాయం మేరకు ఎంపీటీసీ, జెడ్పీటీసీ, మున్సిపల్ ఎన్నికలపై నిర్ణయానికి వస్తామని చెప్పారు. రాష్ట్రంలో 12,728 పంచాయతీలకు గాను 12,702 గ్రామ పంచాయతీలకు మూడు విడతల్లో ఎన్నికలు జరగ్గా, ప్రజాస్వామిక బద్ధంగా స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించడం, ప్రజలు స్వేచ్ఛగా తీర్పును ఇవ్వడం అభినందనీయమని అన్నారు. ప్రజా ప్రభుత్వం రెండేళ్ల పరిపాలన తర్వాత స్థానిక సంస్థల ఎన్నికలతో ప్రజల ముందుకు వెళ్లగా, తమకు 7,527 గ్రామ పంచాయతీల్లో (66 శాతం) ప్రజలు అందించిన ఆశీర్వాదం.. ప్రభుత్వంపై మరింత బాధ్యత పెంచిందని చెప్పారు. ప్రజల ఆశీర్వాదంలో రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి రెండిండినీ సమపాళ్లలో ముందుకు తీసుకెళుతున్నామని అన్నారు. అసెంబ్లీ ఎన్నికలతో పోలిస్తే ఇప్పుడు 21 నియోజక వర్గాల్లో ఆధిక్యం సాధించామని, రెండు ఉపఎన్నికల్లోనూ కాంగ్రెస్ స్పష్టమైన ఆధిక్యం సాధించిందని అన్నారు. పేదలకు తాము అందిస్తున్న సంక్షేమ పథకాలే తమ విజయానికి కారణమని కొనియాడారు. 7,527 గ్రామ

...మిగతాది 2 లో

బంగ్లాదేశ్ లో మళ్లీ సంక్షోభం

✍ జయభేరి, ఢాకా, డిసెంబర్ 18

బంగ్లాదేశ్‌లో ఉగ్రవాద శిక్షణ శిబిరాలు వెలుస్తున్నాయని, అల్‌ఖైదాకు చెందిన వ్యక్తులు అక్కడ చురుగ్గా పనిచేస్తున్నారని ఆ దేశ మాజీ ప్రధాని షేక్ హసీనా కుమారుడు సాజిబ్ వాజేద్ సంచలన వ్యాఖ్యలు చేశారు. బంగ్లాలో ఇలాంటి ఉగ్రచర్యలు భారత్‌కు పెనుముప్పు అని ఆయన హెచ్చరించారు. ఓ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ, బంగ్లాదేశ్‌లో రాజకీయ సంక్షోభం భారత్‌కు అత్యంత ప్రమాదకరం అని అన్నారు. ప్రజాస్వామ్యాలను అణగదొక్కేలా ప్రస్తుత తాత్కాలిక ప్రభుత్వం విధానాలను అనుసరిస్తోందని ఆరోపించారు. ఇస్లామిక్ పార్టీలకు అధికారం కట్టబెట్టే ప్రయత్నం జరుగుతోందని అన్నారు. ఈ మార్పు భారత్‌పై ప్రత్యక్ష ప్రభావం చూపనుందని తెలిపారు. లష్కరే తోయిబా కమాండర్లు బహిరంగ కార్యక్రమాల్లో పాల్గొని మాట్లాడుతున్నారని వెల్లడించారు. ఇవన్నీ భారత్‌కు ముప్పేనని, ఇది వాస్తవమని వ్యాఖ్యానించారు. జమాతే ఇస్లామీ వంటి ఇతర ఇస్లామిక్ పార్టీలకు తాత్కాలిక ప్రభుత్వం అనుకూలంగా వ్యవహరిస్తూ ప్రజాస్వామ్య విలువలను కాలరాస్తోందని ఆరోపించారు. అలాంటి శక్తుల ప్రభావంతో బంగ్లాదేశ్‌లో అస్థిరత నెలకొందని అన్నారు. దేశంలోని సగం మంది ఓటర్లను తాత్కాలిక ప్రభుత్వం రద్దు చేస్తోందని ఆరోపించారు. గతంలో ఇస్లామిక్ సంస్థలపై అవామీ లీగ్ పాలనలో విధించిన ఆంక్షలను యూనస్ ప్రభుత్వం సడలిచిందని ఆయన అన్నారు. భారత్‌కు వ్యతిరేకంగా ఉన్న పాక్ వంటి దేశాలతో బంగ్లాదేశ్ తాత్కాలిక సర్కారు అంటకాగుతోందని విమర్శించారు. అవామీలీగ్ అధికారంలో ఉన్నప్పుడు భారత తూర్పు సరిహద్దులను ఉగ్రవాదుల నుంచి సురక్షితంగా ఉంచామని గుర్తు చేశారు. బంగ్లాదేశ్‌లో ప్రజాస్వామ్యం తిరిగి రావాలని, ఎన్నికలు స్వేచ్ఛగా జరగాలని ఆకాంక్షిస్తున్నట్లు పేర్కొన్నారు.

బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ది ఇయర్ అవార్డు



✍ జయభేరి, విజయవాడ :

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ప్రతిష్టాత్మక బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ది ఇయర్ అవార్డు లభించింది. భారతీ ఎంటర్ ప్రైజెస్ చైర్మన్ సునీల్ భారతి మిట్టల్ నేతృత్వంలోని జ్యూరీ ఈ అవార్డును చంద్రబాబుకు ఇవ్వాలని నిర్ణయించింది. రాష్ట్రంలో వ్యాపార అనుకూల విధానాలు అమలు చేయడం, పారిశ్రామిక సంస్కరణలు చేపట్టడం, పెద్ద ఎత్తున పెట్టుబడులను ఆకర్షించడం వంటి కృషికి గుర్తింపుగా ఈ అవార్డు దక్కింది. కలెక్టర్ల సమావేశంలో మంత్రి అచ్చెన్నాయుడు ఈ అవార్డు ప్రకటన గురించి ప్రస్తావించారు. అవార్డును అందుకున్న ముఖ్యమంత్రికి ప్రజలందరి తరపున అభినందనలు తెలిపారు. సీఎం చంద్రబాబుకు ఎకనమిక్ టైమ్స్ అవార్డు ప్రకటించడం దేశం మొత్తం చర్చనీయాంశమైందని పయ్యావుల కేశవ్ తెలిపారు.

...మిగతాది 2 లో

కాంగ్రెస్ శ్రేణులు నిరసన

- గాంధీభవన్ నుంచి బిజెపి కార్యాలయం వరకు నిరసన ర్యాలీ
- అడ్డుకున్న పోలీసులు.. పలువురి అరెస్ట్
- గాంధీభవన్ గేట్లు మూసేసిన పోలీసులు

✍ జయభేరి, హైదరాబాద్, డిసెంబర్ 18 :

నేషనల్ హెరాల్డ్ కేసులో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు సోనియా గాంధీ, అగ్రనేత రాహుల్ గాంధీను ఇడి కేసులతో వేధిస్తున్నారని కాంగ్రెస్ శ్రేణులు నిరసన చేపట్టారు. ఎఐసిసి పిలుపు మేరకు టిపిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. గాంధీభవన్ నుంచి బిజెపి కార్యాలయం వరకు నిరసన ర్యాలీ జరిగింది. బిజెపి కార్యాలయం ముందు కాంగ్రెస్

...మిగతాది 2 లో

ముఖ్యమంత్రి గారూ! నిరుద్యోగ భృతి ఎప్పుడు?

- డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి

✍ జయభేరి, బద్వేలు:

నిరుద్యోగ భృతి హామీని ఎప్పటి నుండి అమలు చేస్తారని రాజ్యసభ మాజీ సభ్యులు ,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి ముఖ్యమంత్రిని సూటిగా ప్రశ్నించారు. గురువారం బద్వేల్ లో మీడియా సమావేశంలో మాట్లాడుతూ తాము అధికారంలోకి వస్తే 20 లక్షల ఉద్యోగాలు నిరుద్యోగ యువతకు కల్పిస్తామని ,ఉద్యోగం వచ్చినంత వరకు నెలకు 3000 రూపాయలు చొప్పున నిరుద్యోగ భృతి ఇస్తామని కూటమి పార్టీలు ఎన్నికల సందర్భంగా ప్రజలకు హామీ ఇచ్చాయి. సూపర్ సిక్స్ హామీలలో ఇది ప్రధానమైన హామీ. యువత ఈ హామీని నమ్మి కూటమి పార్టీలకు ఓటు వేశారు. గత ఎన్నికల్లో కూటమి పార్టీలు అధికారంలోకి వచ్చేటందుకు ఇది ప్రధానమైన కారణం. కానీ దురదృష్టవశాత్తు అధికారంలోకి వచ్చి 18 నెలలు అయినప్పటికీ ఇంతవరకు ఈ హామీ అమలు కాలేదు. 3000 రూపాయలు కాదు కదా మూడు పైసలు కూడా ఇవ్వలేదు.

...మిగతాది 2 లో

భవిష్యత్తు గెలుపుకు భువనగిరి నుంచే పునాది

7 లో

- యాదాద్రిలక్ష్మీనరసింహస్వామి ఆశీస్సులతో బీఆర్ఎస్‌కు పూర్వవైభవం ఖాయం
- తల్లి పాలిచ్చే బర్రెను వదిలి.. తన్నే దున్నపోతును తెచ్చుకున్నట్లుంది కాంగ్రెస్ పాలన
- ప్రజాబలంతో పంచాయతీ ఎన్నికల్లో తిరుగులేని విజయం సాధించిన బీఆర్ఎస్
- జిల్లా పరిషత్ ఎన్నికలకు సిద్ధం కావాలి.. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

మొదటిపేజీ తరువాయి

పంచాయితీ ఎన్నికల్లో అద్భుతమైన ఫలితాలు సాధించాం

పంచాయితీలను కాంగ్రెస్ పార్టీ గెలిచిందని, 808 సర్పంచ్ స్థానాలను కాంగ్రెస్ రెబల్ అభ్యర్థులు గెలిచారని, పంచాయతీ ఎన్నికల ఫలితాలు తమ రెండేళ్ల పాలనపై తీర్పుగా భావిస్తున్నామని అన్నారు. "రాష్ట్రంలో కొత్తగా రేషన్ కార్డుల జారీ, సన్నబియ్యం పంపిణీ, రైతు రుణమాఫీ, రైతు భరోసా, సన్నధాన్యానికి బోనస్ చెల్లింపు, ఉచిత కరెంట్, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్, రూ. 500 లకే సిలిండర్, 27 వేల కోట్ల రూపాయల మేరకు సున్నా వడ్డీకే మహిళా సమాఖ్యలకు రుణాలు, 4.5 లక్షల మంది నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు, అధికారం చేపట్టిన తొలి ఏడాదిలోనే 61 వేల ఉద్యోగాల భర్తీ, సుదీర్ఘకాలం అపరిష్కృతంగా ఉన్న ఎస్సీ వర్గీకరణ సమస్యకు పరిష్కారం, వందేళ్లుగా జరగని బీసీ కులగణన చేపట్టడం, పేదలకు మంచి విద్యను అందించాలన్న ప్రయత్నాలు... ఇలా అనేక అంశాల్లో ప్రభుత్వం ఒక క్రమపద్ధతిలో అభివృద్ధిని, సంక్షేమ కార్యక్రమాలతో ముందుకు వెళుతోంది" అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వివరించారు.

పూర్తిగా స్వేచ్ఛాయుత, ప్రజాస్వామ్య వాతావరణంలో ఎన్నికలు జరిగాయని, కక్ష రాజకీయాలకు దూరంగా ఉండి.. ప్రజలకు చేరువగా ఉండి విజయం సాధించామని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఒకవైపు ఆదాయాన్ని పెంచుకుంటూ దుబారాను తగ్గిస్తూ సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని, ఒక్క రూపాయి కూడా దుర్వినియోగం జరక్కుండా ప్రజలకు మేలు చేయాలన్నదే ప్రభుత్వ తాపత్రయమని ఒక ప్రశ్నకు సమాధానంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు. కృష్ణా, గోదావరి జలాలపై తెలంగాణ హక్కులకు సంబంధించి పూర్తి వివరాలతో శాసనసభలో చర్చించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని చెప్పారు.

చంద్రబాబుకి బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ది ఇయర్ అవార్డు

ఈ రాష్ట్రం గతంలో దాదాగిరిని చూసింది. అభివృద్ధికి దూరమైంది. ఆంధ్రప్రదేశ్ ఇప్పుడు నాయుడుగిరిని చూస్తోంది.. అభివృద్ధి వైపు పరుగులు పెడుతోంది. సంస్కరణలు చేపట్టాలంటే చాలా ధైర్యం కావాలి.. సీఎం చంద్రబాబుకు టన్నుల కొద్ది ధైర్యం ఉంది. మొత్తంగా కూటమి పాలనలో 25 కొత్త పాలసీలు తెచ్చారని గుర్తు చేశారు. ప్రతి రోజూ కొత్తరకంగా ఆలోచన చేయాలనే సీఎం చెబుతారని ముఖ్యమంత్రి చంద్రబాబు ఓ జనరేషన్ ముందే ఆలోచిస్తారని పయ్యావుల కేశవ్ అన్నారు. ఆర్థిక సంస్కరణలను అందిపుచ్చుకుంది మొదటి రాష్ట్రం నాడు ఏపీని నిలిపారు. పవర్ సెక్టార్ రిఫామ్స్ తెచ్చింది చంద్రబాబేనన్నారు. దేశంలో అత్యంత ప్రముఖులతో కూడిన జ్యూరీ ఈ అవార్డును ప్రకటించింది. ఇప్పటి వరకు కేంద్రంలో ఉన్న వాళ్లకే ఈ ఆవార్డు ఇచ్చారు... ఓ రాష్ట్ర ముఖ్యమంత్రికి తొలిసారిగా ఇచ్చిందని.. సీఎంతో కలిసి పని చేస్తున్నందుకు గర్వంగా ఉందని పయ్యావుల అన్నారు ఈ తరహా అవార్డులు ఎప్పుడూ తీసుకోలేదు. విదేశీ యూనివర్సిటీలు డాక్టరేట్ ఇస్తామన్నా సున్నితంగా తిరస్కరించానని చంద్రబాబు గుర్తు చేశారు. ఈ అవార్డు రావటం వెనుక క్రెడిట్ అంతా నా సహచరులు, అధికారులు, కలెక్టర్లదేనన్నారు.

ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విషయంలో గతంలో గుజరాత్ మొదటిస్థానంలో నిలిచింది. ఆ తర్వాత ప్రతీ ఏడాదీ ఏపీనే అగ్రస్థానంలో నిలిచింది. ఎన్నిసార్లు నిబంధనలు మార్చినా మనమే నెంబర్ వన్ గా ఉన్నామని తెలిపారు. మనం ఇప్పుడు గేర్ మార్చి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానం ద్వారా పెట్టుబడులను ఆకర్షిస్తున్నాం. 18 నెలల్లో 25 పాలసీలను తీసుకువచ్చి పరిశ్రమలను, పెట్టుబడులను తీసుకువస్తున్నాం. ప్రతీ నెలా ఎస్ఐపీసీ, ఎస్ఐపీబీల ద్వారా పెట్టుబడులకు ఆమోదం తెలియచేశామన్నారు. పవన్ కల్యాణ్ పూర్తి సహకారం అందిస్తున్నారు... ఇక కేంద్రం ఇస్తున్న సహకారాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ మరువకూడదు. ధ్వంసమైన రాష్ట్రాన్ని పునర్నిర్మించగలుగుతారా అని చాలా మంది అనుమానాలు వ్యక్తం చేశారు. రాష్ట్రాన్ని పునర్నిర్మిస్తామని చెప్పాం చేసి చూపిస్తున్నాం. ప్రజలు, పరిశ్రమలు ఏపీని విశ్వసిస్తున్నాయి. దేశంలోని ఏ రాష్ట్రమూ తీసుకురాని విధంగా పారిశ్రామిక ప్రోత్సాహకాల కోసం ఎస్క్రో ఖాతాను తీసుకువచ్చాం... దీనికి త్వరలోనే మార్గదర్శకాలు జారీ చేస్తాం. లేబర్ కోడ్ గైడ్ లైన్స్ విషయంలోనూ కేంద్రం ఏపీని సంప్రదించింది. అందుకే ఇప్పుడు గేర్ మార్చి స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ గవర్నెన్స్ ను అమలు చేయాలని నిర్ణయించామన్నారు.

పవన్ అభినందన

ముఖ ఆంగ్ల దినపత్రిక 'ది ఎకనామిక్ టైమ్స్' అందించే ప్రతిష్ఠాత్మక 'బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ది ఇయర్' పురస్కారం ఏపీ సీఎం చంద్రబాబుకు లభించడం పట్ల డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా చంద్రబాబుకు ఆయన హృదయపూర్వక అభినందనలు తెలిపారు.చంద్రబాబును ఒక దార్శనిక నేతగా పవన్ కల్యాణ్ అభివర్ణించారు. రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించడం, ఐటీ, గ్రీన్ ఎనర్జీ రంగాలను ప్రోత్సహించడం, పాలనలో సంస్కరణలు తీసుకురావడంలో ఆయన చూపిన చొరవ, కృషి ఎంతో స్ఫూర్తిదాయకమని కొనియాడారు. ఆయన చేపట్టిన కార్యక్రమాలు 'స్వర్ణాంధ్ర 2047' లక్ష్య సాధనకు మార్గం సుగమం చేస్తున్నాయని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. రాష్ట్రం, దేశం అభివృద్ధి పథంలో పయనించేందుకు చంద్రబాబు చేస్తున్న కృషికి మరింత శక్తి చేకూరాలని ఆకాంక్షిస్తున్నట్లు పవన్ కల్యాణ్ తన సందేశంలో తెలిపారు. ఆయన మరిన్ని విజయాలు సాధించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు చెప్పారు.

నిరుద్యోగ భృతి ఎప్పుడు?

ఈ 18 నెలల్లో ఒక్కొక్క నిరుద్యోగికి 54000 రూపాయలచొప్పున ప్రభుత్వం ఎగ్గొట్టింది. నిరుద్యోగిత శాతం ఆంధ్రప్రదేశ్లో ఎక్కువగా ఉండడం సోచనీయం. నిరుద్యోగిత శాతం జాతీయ స్థాయిలో 5.2 శాతం ఉండగా ఆంధ్రప్రదేశ్లో 8.2 శాతంగా ఉండడం గమనార్హం. పురుషుల్లో 7.2% ఉండగా మహిళల్లో 10.1 శాతం ఉంది. మన పొరుగురాష్ట్రాలైన తెలంగాణలో నిరుద్యోగిత శాతం 5.7 శాతం, కర్ణాటకలో 2.8%, తమిళనాడులో 2.8% ,కేరళలో 8 శాతం ఉండగా మన రాష్ట్రంలో 8.2 శాతం ఉంది.

యువతను నమ్మించి మోసగించడం భావ్యం కాదు .ఇప్పటికైనా నిరుద్యోగ సమస్యను పరిష్కరించేందుకు కృషి చేయాలని ,వచ్చే జనవరి ఒకటో తేదీ నుంచి 3000 రూపాయలు చొప్పున నిరుద్యోగ భృతి అమలు చేయాలని తులసి రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మీడియా సమావేశంలో కాంగ్రెస్ పార్టీ కడప జిల్లా ప్రధాన కార్యదర్శి ఎర్రగుడి అచ్యుతరాజు, కాంగ్రెస్ పార్టీ బద్వేలు పట్టణ అధ్యక్షులు పగడాల నరసింహ బద్వేలు గ్రామీణ మండల శాఖ అధ్యక్షుడు అంబవరం సుధాకర్ రెడ్డి, యువజన కాంగ్రెస్ నాయకులు బాసు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు అమర్నాథ్ రెడ్డి, ఉత్తన్న, బండారు వెంకటేశు, చిన్నకోట్ల నాగరాజు, నామా వినయ్ తదితరులు పాల్గొన్నారు.

బుడిగి రామసుబ్బారెడ్డిని పరామర్శించిన తులసి రెడ్డి.

బద్వేల్ కు చెందిన సీనియర్ రాజకీయ నాయకుడు బుడిగి రామసుబ్బారెడ్డి ఇటీవల తిరుపతిలో గుండెకు శస్త్ర చికిత్స చేయించుకుని ఇంటికి వచ్చారు. ఈ విషయం తెలుసుకున్న తులసి రెడ్డి గురువారం బద్వేల్ లో బుడిగి రామసుబ్బారెడ్డిని పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు . బుడిగి రామసుబ్బారెడ్డి త్వరగా మామూలు పరిస్థితికి రావాలని ఆకాంక్షించారు. కాంగ్రెస్ నాయకులు అచ్యుత రాజు, పగడాల నరసింహులు, కాంగ్రెస్ పార్టీ బద్వేల్ పట్టణ అధ్యక్షుడు పగడాల నరసింహ, సుధాకర్ రెడ్డి, బాసు, అమర్నాథ్ రెడ్డి, ఉత్తన్న, బండారు వెంకటేశు, చిన్నకోట్ల నాగరాజు, నామా వినయ్ రామసుబ్బారెడ్డి పరామర్శించిన వారిలో ఉన్నారు.

ఏసీబీ వలలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్

✍ జయభేరి, ఖమ్మం (కారేపల్లి)డిసెంబర్ 18 :

ఖమ్మం జిల్లా కారేపల్లి మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ దౌలూరి శుభకామేశ్వరి దేవి ఏసీబీ వలలో చిక్కారు. కారేపల్లి మండలానికి చెందిన ఓ వ్యక్తి దగ్గర ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ ఇచ్చేందుకు పదివేల రూపాయలు లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండ్‌గా దొరికిపోయింది. ఏసీబీ డీఎస్పీ వై.రమేష్ ఆధ్వర్యంలో కారేపల్లిలోని ఆమె ఇంటి వద్ద వలవేసి దాడులు నిర్వహించి పట్టుకున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

కాషాయంగా మారుతున్న అరుణం

కేరళలో భారతీయ జనతా పార్టీ వికసించడం ప్రారంభించింది. భారతీయ జనతా పార్టీకి ఇప్పుడు ఓ సీఎం ఫేస్ కూడా రెడీగా ఉన్నారు . కాకపోతే ఆ ఫేస్ ఇంకా కాంగ్రెస్‌లోనే ఉన్నారు. కానీ బీజేపీతో దగ్గరగా ఉన్నారు. కాంగ్రెస్ పార్టీలో ఉన్నా లేనట్లేగానే వ్యవహరిస్తున్నారు. ఆయనే శశిథరూర్. రాష్ట్రాల్లో అధికారంలోకి రావాలంటే.. ముఖ్యంగా ఎదుగుతున్న పార్టీకి ఓ బలమైన నాయకత్వం కావాలి. కేరళలో ఇప్పటి వరకూ అలాంటి నాయకత్వాన్ని బీజేపీ పలుమార్లు టెస్ట్ చేసింది. రాజీవ్ చంద్రశేఖర్, సురేష్ గోపి సహా చాలా మందిని ప్రయత్నించింది. ఏదీ వర్కవుట్ కాలేదు. కానీ శశిథరూర్ మాత్రం అందరి కంటే బెస్ట్ ఆప్షన్ అవుతారుకేరళలో స్థానిక సంస్థల ఎన్నికల ఫలితాలు పాలకవర్గం సిపిఎం నేతృత్వం లోని ఎల్‌డిఎఫ్‌కు, విపక్ష కాంగ్రెస్ సారథ్యంలోని యుడిఎఫ్‌కు గట్టి షాక్ ఇచ్చాయి. చివరకు కేరళ రాజకీయ తెరపై 'కమలం' విరిసింది.

రానున్న ఏప్రిల్ మే నెలల్లో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో మూడోసారి కూడా అధికారం చేపట్టేలా ఈ స్థానిక సంస్థల ఎన్నికల ఫలితాలు ప్రేరణ కలిగిస్తాయని ఎంతో కలలుగన్న ఎల్‌డిఎఫ్‌కు తీవ్ర ఆశాభంగం తప్పలేదు. గ్రామ పంచాయతీలు, బ్లాక్ పంచాయతీలు, మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ నేతృత్వం లోని విపక్షానికే చోటు లభించడం అనూహ్య పరిణామం. 14 జిల్లా పంచాయతీల్లో ఒక్కో ఫ్రంట్ చెరి సమాన సంఖ్యలో సీట్లు దక్కించుకున్నాయి. గత రెండు దశాబ్దాలుగా అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలుతో ప్రజలను ప్రభావితం చేయడంలో పాలకవర్గం ఎల్‌డిఎఫ్ రికార్డు నెలకొల్పినప్పటికీ, ఈసారి దశాబ్ద కాలంగా అధికారంలో లేని యుడిఎఫ్ పైనే ఓటర్లు సానుభూతి చూపించడం ప్రత్యేకంగా గమనించవలసి ఉంది. ప్రతి ఐదేళ్లకు ప్రభుత్వం మారే 50 ఏళ్ల సంప్రదాయాన్ని 2021 లో ఎల్‌డిఎఫ్ ఛేదించినా, ఈసారి ప్రభుత్వంపై వ్యతిరేకత ఎక్కువగానే కనిపించింది. శబరిమల అయ్యప్ప క్షేత్రం లోని బంగారు ఆభరణాల చోరీ, ఆలయ యాజమాన్య బోర్డు ప్రెసిడెంట్ అయిన సిపిఎం నాయకుని అరెస్టు, ఆయనపై తదుపరి చర్య తీసుకోవడానికి అధికార పార్టీ సిపిఎం అంగీకరించకపోవడం ఇవన్నీ అయ్యప్ప భక్తులకే కాదు, ప్రజలకు కూడా తీవ్ర ఆగ్రహాన్ని కలిగించాయి.

ఈ విషయం లో అలసత్వం చూపిస్తే తీవ్ర పరిణామాలుంటాయని యుడిఎఫ్ హెచ్చరించింది కూడా. ఇక కాంగ్రెస్ నేతృత్వం లోని యుడిఫ్ విషయానికి వస్తే యువజన కాంగ్రెస్ శాసనసభ్యునిపై అత్యాచార కేసులు ఉన్నప్పటికీ, స్థానిక విజయం అసెంబ్లీ ఎన్నికల ముందు యుడిఎఫ్‌ను మరింత బలోపేతం చేసిందని చెప్పవచ్చు. కాంగ్రెస్‌లో అంతర్గత కుమ్ములాటలున్నాయి. కానీ వాటి గురించి ప్రజలు పట్టించుకోలేదు. కాంగ్రెస్ పార్టీ నాయకత్వమే ఆ సమస్యను పరిష్కరించుకుంటుందని విడిచిపెట్టి యుడిఎఫ్‌కే పట్టం కట్టారు. దీన్ని గమనించి పార్టీలోని అంతర్గత కుమ్ములాటల చిక్కుముడులను అధిష్ఠాన వర్గం ముందు పరిష్కరించక తప్పదు. క్షేత్రస్థాయిలో ప్రజలు ఎలాంటి సమస్యలను ఎదుర్కొంటున్నారో ఎప్పటికప్పుడు పరిశీలించి, ఆమేరకు స్థానిక నాయకత్వాన్ని పటిష్టపర్చాలి. ప్రజల్లో పార్టీపై నమ్మకం పెంచాలి. ఈ విజయావకాశాన్ని రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో తమకు తిరిగి ప్రజలు పట్టం కట్టేలా కాంగ్రెస్ నేతృత్వం లోని యుడిఎఫ్ గట్టిగా నిర్మాణాత్మక కృషి సాగిస్తేనే కొంతవరకు నెగ్గుకు రాగలుగుతుంది. తిరువనంతపురం కార్పొరేషన్‌లో ఘన విజయం సాధించిన ఎన్‌డిఎ కూటమి కార్పొరేషన్ పాలనా పగ్గాలు చేపట్టడానికి రంగం సిద్ధం చేసుకుంటోంది.. తిరువనంతపురం మున్సిపల్ కార్పొరేషన్‌లో 45 ఏళ్లుగా ఎల్‌డిఎఫ్ పాలనే కొనసాగుతోంది. ఈసారి మొత్తం 101 వార్డుల్లో 50 వార్డులను బిజెపి (ఎన్‌డిఎ) గెల్చుకుంది. ఎల్‌డిఎఫ్‌కు 29 వార్డులు, యుడిఎఫ్‌కు 19 వార్డులు మాత్రమే దక్కాయి.

అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ ప్రకటనకు ఇంకా చాలా కాలం ఉన్నప్పటికీ తిరువనంతపురం లోక్‌సభ నియోజకవర్గం లోని ఏడు అసెంబ్లీ సెగ్మెంట్లలో ఈసారి గెలుపొందడానికి బిజెపి వ్యూహాలు రూపొందిస్తోంది. 2021 అసెంబ్లీ ఎన్నికల్లో అధికార పార్టీ ఎల్‌డిఎఫ్ 99, విపక్షం యుడిఎఫ్ 41 స్థానాలు గెల్చుకోగా, త్రిస్సూర్ స్థానాన్ని ఎన్‌డిఎ దక్కించుకుంది. ఇప్పుడు స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎన్‌డిఎ థర్డ్ ఫ్రంట్‌గా అవతరించకుండా ఉంటే స్థానిక సంస్థల విజయాలపై యుడిఎఫ్ మరింత ఉత్సాహంగా ఉండేది. రాష్ట్రంలో ఎక్కువగా ద్విపార్శ్వ సంకీర్ణ పోటీలు జరుగుతున్నాయి. ఈ పార్టీలు ఏ సమయంలో ఎటువైపు మొగ్గు చూపుతాయో చెప్పడం కష్టం. ఈ నేపథ్యంలో మూడవ ఫ్రంట్‌గా ఎన్‌డిఎ కూటమి అవతరించడం మిగతా పార్టీలన్నిటికీ గందరగోళంగా మారే పరిస్థితి ఏర్పడుతుంది. దేశంలోనే ఏకైక వామపక్ష పాలక రాష్ట్రంగా కేవలం తన వ్యక్తిత్వంతో ఆదర్శాన్ని పినరయి విజయన్ ప్రదర్శించారు. ఇప్పుడు ఓటు వాటాల పరంగా వారి ఉనికితో సంబంధం లేకుండా ఎల్‌డిఎఫ్ ఓడిపోవడం వామపక్ష పార్టీలను ఓ మూలకు నెట్టేసినట్టే అవుతోంది. 2024 సార్వత్రిక ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి సురేష్ గోపీ త్రిస్సూర్ లోక్‌సభ స్థానం నుంచి 74,686 ఓట్ల మెజార్టీతో చారిత్రాత్మక విజయం సాధించారు. బిజెపి ఏకైక ఎంపీగా నిలిచారు. ఈ విజయం కేరళ రాజకీయాల్లో త్రిముఖ పోటీకి నాంది పలికిందని, రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపికి విజయావకాశాలు మెండుగా ఉంటాయని కాషాయ నాథులు అంచనా వేశారు. కానీ లోక్‌సభ ఎన్నికల ప్రభావం స్థానిక సంస్థల ఎన్నికలపై ఏమాత్రం పడలేదు. కమలనాథుల అంచనాలన్నీ తలకిందులయ్యాయి. 2020 నుంచి త్రిస్సూర్ స్థానిక సంస్థల ఎన్నికల ఫలితాలు బిజెపికి తప్పుడు సంకేతాలనే అందిస్తున్నాయి. ఆనాడు త్రిస్సూర్ అసెంబ్లీలో బిజెపి 6, ఎల్‌డిఎఫ్, యుడిఎఫ్ చెరో 24 స్థానాలను సాధించుకున్నాయి. ఈసారి అసెంబ్లీ ఎన్నికల్లో త్రిస్సూర్ అసెంబ్లీ సెగ్మెంట్‌లో ఇలాంటి ఫలితాలు రాకూడదని పార్టీలు అనుకుంటున్నాయి. ఏదేమైనా సిపిఎం పట్టు సడలి అరుణ కిరణాలు మసకబారుతున్నాయా? అన్న ప్రశ్న ఎదురవుతోంది.స్థానిక సంస్థల ఎన్నికల్లో వచ్చిన విజయాలతో బీజేపీ అసెంబ్లీ ఎన్నికల్లో బలంగా పోటీ పడటం ఖాయంగా కనిపిస్తోంది. 2026లోనే అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. అధికార లెఫ్ట్ డెమొక్రటిక్ ఫ్రంట్ తన ఓటు బ్యాంకును బీజేపీకి కోల్పోతోంది. కాంగ్రెస్ నేతృత్వంలోని యూడీఎఫ్..స్థానిక ఎన్నికల్లో అత్యధిక విజయాలు సాధించింది. ఇదే ట్రెండ్ కొనసాగితే.. ముక్కోణపు పోటీ జరుగుతుంది. అప్పుడు ముఖ్యమంత్రి అభ్యర్థులే కీలకం అవుతారు. శశిథరూర్ ..బీజేపీ సీఎం ఫేస్ గా నిలబడితే.. అదో అడ్వాంటేజ్ అయ్యే అవకాశాలు ఉంటాయి. మోదీ, షాల రాజకీయాలను .. ఎవరూ తక్కువ అంచనా వేయలేరు.

కాంగ్రెస్ శ్రేణులు నిరసన

నాయుకులు ధర్నా తల పెట్టారు. వివిధ జిల్లాల నుంచి గాంధీభవన్ కు భారీగా కాంగ్రెస్ శ్రేణులు తరలివచ్చారు. గాంధీభవన్ వద్ద భారీగా పోలీసు బలగాలు మోహరించారు. పోలీసులు అడ్డుకోవడంతో గాంధీ భవన్ గేటు వద్ద బైఠాయించారు. ర్యాలీని పోలీసులు అడ్డుకోవడంతో ఉద్రిక్తత నెలకింది. సోనియా గాంధీ, రాహుల్ గాంధీ జిందాబాద్..కాంగ్రెస్ పార్టీ జిందాబాద్ అంటూ కార్యకర్తల నినాదాలు చేసారు. టీపీసీసీ ఛీఫ్ మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ రాహుల్, సోనియా గాంధీ పై బీజేపీ అక్రమ కేసు లు పెడుతుంది. ఢిల్లీ కోర్టు లో ఈడీ వేసిన చార్జిషీట్ ని కొట్టివేసింది. స్వతంత్రం నుండి ఉన్న పేపర్ నేషనల్ హెరల్డ్. దేశ కోసం ఆస్తుకు త్యాగం చేసిన కుటుంబం గాంధి కుటుంబం. అలాంటి కుటుంబం పై కావాలనే బీజేపీ వేధింపులకు గురి చేస్తుంది. ఇదే అంశాన్ని మేము ప్రజలోకి తీసుకెళ్తాము. శాంతియుతంగా మా నిరసన, ర్యాలీ ఉంటుందని అన్నారు. పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్ ఛార్జ్ మీనాక్షి నటరాజన్ మాట్లాడుతూ.. ఎప్పటికైనా సత్యమే గెలుస్తుంది. నేషనల్ హెరల్డ్ పేపర్ కేసు విషయం లో అదే జరిగింది. రేపు కూడా అదే జరుగుతుంది. బీజేపీ పెడుతున్న అక్రమ కేసు లా గురించి ప్రజలకు వాస్తవాలు చెప్తాము. గాంధి కుటుంబం పై బీజేపీ కక్షసాధింపు చర్యలకు పాల్పడుతుంది. గాంధీ పేరు ని సైతం తొలిగిస్తుంది.

న్యాయం గెలవడానికి సమయం పట్టొచ్చు.. కానీ చివరికి గెలిచేది న్యాయమే.. నేషనల్ హెలర్డ్ పేపర్ గురించి బీజేపీ కి ఏమి తెలియదు. మా మార్గమే అహింస మార్గం.. అలాగే శాంతుయుతంగా నిరసన చేసి ప్రజలకు వాస్తవాలు తెలిచేస్తామని అన్నారు. కాగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీలో ఉద్రిక్త పరిస్థితుల మధ్య టీపీసీసీ జనరల్ సెక్రటరీ సంధ్యా రెడ్డి సొమ్మసిల్లి పడిపోయారు. గాంధీ భవన్ నుంచి వందలాది మంది కాంగ్రెస్ కార్యకర్తలతో కలిసి బీజేపీ కార్యాలయానికి ర్యాలీగా బయలుదేరిన సమయంలో, పోలీసులు ర్యాలీని అడ్డుకోవడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. ఈ క్రమంలో సంధ్యా రెడ్డి అస్వస్థతకు గురయ్యారు. ఈ ఘటనను గమనించిన ఏఐసీసీ ఇంచార్జీ మీనాక్షి నటరాజన్, టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ వెంటనే స్పందించి, సంధ్యా రెడ్డికి దగ్గరుండి ప్రాథమిక చికిత్స అందించారు. అనంతరం ఆమె ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని పార్టీ వర్గాలు వెల్లడించాయి.

మహిళలకు ఉచిత బస్సు స్కీమ్

- **కేఎస్ఆర్టీసీకి 4000 కోట్లు బాకీ పడ్డ కర్నాటకరాష్ట్ర ప్రభుత్వం**

✍ జయభేరి, బెంగుళూరు, డిసెంబర్ 18 :

కర్నాటకలో మహిళలకు ఉచిత బస్సు స్కీమ్ పై తీవ్ర విమర్శలు వెల్తువెత్తుతున్నాయి. కేఎస్ఆర్టీసీకి అక్కడి రాష్ట్ర ప్రభుత్వం సుమారు 4000 కోట్లు బాకీ ఉన్నట్లు తెలుస్తోంది. శక్తీ స్కీమ్ కింద మహిళలకు కర్నాటక సర్కారు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తున్నది. అయితే ఆ స్కీమ్ కింద రావాల్సిన 4 వేల కోట్లు ఇంకా బాకీ ఉన్నట్లు ఆర్టీసీ పేర్కొన్నది. కర్నాటక అసెంబ్లీలో దీనికి సంబంధించిన నివేదికను రావాణా శాఖ ప్రవేశ పెట్టింది. మహిళలకు ఉచిత బస్సు పథకాన్ని జూన్ 11, 2023లో ప్రారంభించార. కర్నాటక రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ(కేఎస్ఆర్టీసీ), బెంగుళూరు మెట్రోపాలిటన్ రవాణా సంస్థ(బీఎంటీసీ), వాయవ్య కర్నాటక రవాణా సంస్థ(ఎన్‌డబ్ల్యూకేఆర్టీసీ), కల్యాణ రోడ్డు రవాణా సంస్థ(కేకేఆర్టీసీ) ఇప్పటి వరకు సుమారు 650 కోట్ల మంది మహిళా ప్రయాణికులకు ఉచిత బస్సు సౌకర్యాన్ని కల్పించింది.కర్నాటక ప్రభుత్వం గత మూడేళ్ల నుంచి సగటును వెయ్యి కోట్లకు పైగా రాష్ట్ర రవాణా శాఖకు బాకీ ఉన్నది. 2023 24 సంవత్సరానికి 1181 కోట్లు, 202425 సంవత్సరానికి 1171 కోట్లు, 202526 నవంబర్ వరకు 1656 కోట్లు కర్నాటక ప్రభుత్వం ఆర్టీసికి బాకీ ఉన్నది. అయితే మొత్తం కలిపి 4 వేల కోట్లు దాటింది. ఇక ఇప్పటి వరకు ఉచిత బస్సు స్కీమ్ కోసం 11,748 కోట్లను రిలీజ్ చేసినట్లు సర్కారు పేర్కొన్నది. పెండింగ్‌లో ఉన్న నిధుల వల్ల ఆర్టీసీ సంస్థ ఆర్థిక సమస్యలు తలెత్తుతున్నాయి.రాష్ట్ర ప్రభుత్వ ఆర్టీసీ విభాగాన్ని కాంగ్రెస్ సర్కారు నాశనం చేస్తున్నట్లు బీజేపీ ఆరోపించింది. ప్రజా రవాణా వ్యవస్థను చిన్నాభిన్నం చేసిందని పేర్కొన్నది. కర్నాటక ఆర్టీసికి భారీగా నష్టాలు వస్తున్నాయని, అయితే ఉచిత బస్సు స్కీమ్‌తో ఆ నష్టం మరీ ఎక్కువగా ఉందని మండలి ప్రతిపక్ష నేత చాలువాడి నారాయణస్వామి తెలిపారు. నష్టాల్లో ఉన్న ఆర్టీసిని కాపాడకుండా, దాన్ని ఆర్థికంగా మరింత దెబ్బ తీస్తున్నట్లు ఆయన ఆరోపించారు. కానీ కాంగ్రెస్ సర్కారు మాత్రం శక్తీ స్కీమ్ పట్ల ధీమాగా ఉన్నది. ప్రజా రవాణా వ్యవస్థను మహిళలు విస్తృతంగా వినియోగిస్తున్నట్లు ఆ పార్టీ పేర్కొన్నది. త్వరలోనే అన్ని బాకీలను చెల్లిస్తామని పార్టీ పేర్కొన్నది. మహిళలకు వ్యతిరేకంగా బీజేపీ ప్రవర్తిస్తున్నదని రవాణా శాఖ మంత్రి రామలింగం ఆరోపించారు.

భవిష్యత్తు గెలుపుకు భువనగిరి నుంచే పునాది

- యాదాద్రిలక్ష్మీనరసింహస్వామి ఆశీస్సులతో బీఆర్ఎస్‌కు పూర్వవైభవం ఖాయం
- తల్లి పాలిచ్చే బర్రెను వదిలి.. తన్నే దున్నపోతును తెచ్చుకున్నట్లుంది కాంగ్రెస్ పాలన
- ప్రజాబలంతో పంచాయతీ ఎన్నికల్లో తిరుగులేని విజయం సాధించిన బీఆర్ఎస్
- జిల్లా పరిషత్ ఎన్నికలకు సిద్ధం కావాలి.. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

✍ జయభేరి, భువనగిరి :

బీఆర్ఎస్ పార్టీకి పూర్వవైభవం ప్రారంభమైందని, భవిష్యత్తులో సాధించబోయే అఖండ విజయాలకు యాదాద్రి భువనగిరి జిల్లా గడ్డ పునాది వేసిందని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ స్పష్టం చేశారు. యాదాద్రి భువనగిరి జిల్లా పార్టీ కార్యాలయంలో నూతనంగా ఎన్నికైన సర్పంచులు ,ఉప సర్పంచులు, వార్డు సభ్యుల అభినందన సభలో పాల్గొన్న ఆయన, కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ కార్యకర్తల్లో నూతనోత్సాహాన్ని నింపారు. అధికారం కోల్పోయిన చోటనే పూర్వవైభవం పెద్దలు చెప్పినట్లు ఎక్కడైతే అధికారం పోగొట్టుకున్నామో, అక్కడే వెతుక్కోవాలని, ఈరోజు సర్పంచ్ ఎన్నికల ఫలితాలు ఆ ఉత్సాహాన్ని ఇస్తున్నాయని కేటీఆర్ పేర్కొన్నారు. రెండేళ్ల కిందట అసెంబ్లీ ఎన్నికల్లో కొద్దిపాటి ఓట్ల తేడాతో నిరాశ ఎదురైనా, నేడు భువనగిరిలో 56 మంది, ఆలేరులో 74 మంది, మునుగోడులో 15 మంది, తుంగతుర్తిలో 9 మంది, నకిరేకల్‌లో 7 మంది.. ఇలా జిల్లా వ్యాప్తంగా మొత్తం 161 మంది సర్పంచులను గెలిపించుకోవడం సామాన్య విషయం కాదని ఆయన కొనియాడారు. ఈ విజయం రాష్ట్ర వ్యాప్తంగా పార్టీ శ్రేణులకు వెయ్యి ఏనుగుల బలాన్ని ఇచ్చిందని, యాదాద్రిలక్ష్మీనరసింహస్వామి ఆశీస్సులతో గులాబీ జెండా మళ్లీ రెపరెపలాడుతుందని ధీమా వ్యక్తం చేశారు.

కాంగ్రెస్ వికృత రాజకీయంపై నిప్పులు

కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత రాజకీయం అత్యంత గలీజుగా మారిందని కేటీఆర్ మండిపడ్డారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలోని బీఆర్ఎస్ కార్యకర్తలపై జరుగుతున్న దాడులను ఆయన తీవ్రంగా ఖండించారు. నూతనకల్ మండలంలో మల్లయ్య యాదవ్‌ను కిరాతకంగా చంపడం, నల్గొండలో అభ్యర్థిపై దాడి చేసి అమానవీయంగా మూత్రం తాగించి అవమానించడం వంటి ఘటనలు కాంగ్రెస్ నాయకుల వికృత మనస్తత్వానికి నిదర్శనమని ధ్వజమెత్తారు. పదేళ్ల పాలనలో కేసీఆర్ గారు ఎప్పుడూ ఇలాంటి చిల్లర రాజకీయాలకు తావివ్వలేదని గుర్తు చేశారు. అధికారులు కూడా అధికార పక్షానికి కొమ్ము కాస్తూ, గెలిచిన బీఆర్ఎస్ అభ్యర్థులను దొంగతనంగా ఓడించే ప్రయత్నం చేస్తున్నారని, 150కి పైగా గ్రామాల్లో జరుగుతున్న ఈ అన్యాయంపై కోర్టుల ద్వారా న్యాయపోరాటం చేస్తామని హెచ్చరించారు.

అభివృద్ధి ముసుగులో ఫిరాయింపులు – సిగ్గులేని రాజకీయం

పార్టీ మారిన 10 మంది ఎమ్మెల్యేలపై కేటీఆర్ నిప్పులు చెరిగారు. అభివృద్ధి కోసమే కాంగ్రెస్‌లోకి వెళ్లామని సిగ్గు లేకుండా మైకుల్లో చెబుతున్న కడియం శ్రీహరి వంటి నాయకులు, అసెంబ్లీలో ఏ పార్టీలో ఉన్నారో చెప్పుకోలేని హీనస్థితిలో ఉన్నారని ఎద్దేవా చేశారు. 70 ఏళ్ల వయసులో సంపాదించుకున్న గౌరవాన్ని రేవంత్ రెడ్డి సంకలో చేరి నాశనం చేసుకున్నారని, గబ్బిలాలు సూరు పట్టుకుని వేలాడినట్లు వీరి పరిస్థితి తయారైందని ఘాటుగా విమర్శించారు. స్పీకర్ గారు కూడా ముఖ్యమంత్రి చెప్పినట్లు ఆడుతూ, ఫిరాయింపులు కనపడనట్లు నటిస్తున్నారని దుయ్యబట్టారు.

రేవంత్ రెడ్డి అబద్ధాల పాలన

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మూడు ఫీట్లు ఉన్నా ముప్పై ఫీట్ల డైలాగులు కొడతారని, కానీ క్షేత్రస్థాయిలో ప్రజలు మోసపోయామని గ్రహిస్తున్నారని కేటీఆర్ అన్నారు. తులం బంగారం ఇస్తామని, పింఛన్లు పెంచుతామని లంగ మాటలు చెప్పి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని, ఇప్పుడు రైతుబంధు రాక రైతులు అల్లాడుతున్నారని పేర్కొన్నారు. తినే పళ్లెంలో మన్ను పోసుకున్నామని, పాలిచ్చే బర్రెను వదిలి తన్నే దున్నపోతును తెచ్చుకున్నామని ప్రజలు బాధపడుతున్నారని వ్యాఖ్యానించారు.

జిల్లా పరిషత్ ఎన్నికలకు సిద్ధం కావాలి

వచ్చే జిల్లా పరిషత్ ఎన్నికల్లో బీఆర్ఎస్ సత్తా చాటాలని, భువనగిరి కోటపై గులాబీ జెండా ఎగరాలని పిలుపునిచ్చారు. సర్పంచులు, ఎంపీటీసీలు సమన్వయంతో పనిచేయాలని,పార్టీ బిఫామ్ మీద జరిగే ఈ ఎన్నికల్లో కారు గుర్తుకు తిరుగులేని విజయం అందించాలని కోరారు. ఇందిరమ్మ ఇళ్లు, పింఛన్లు ఎవరి అత్త సొమ్ము కాదని, అవి రాజ్యాంగబద్ధంగా ప్రజలకు అందాల్సిన హక్కులని, ఏ ఎమ్మెల్యే వాటిని ఆపలేడని భరోసా ఇచ్చారు.

కేసీఆర్ హయాంలో అద్భుత ప్రగతి - సాక్ష్యంగా నిలిచిన ప్రాజెక్టులు

గత పదేళ్లలో కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ, ముఖ్యంగా ఉమ్మడి నల్గొండ జిల్లా సాధించిన అభివృద్ధిని కేటీఆర్ వివరించారు. "ఒక్క మెడికల్ కాలేజీ లేని నల్గొండలో నేడు మూడు మెడికల్ కాలేజీలు, నర్సింగ్ కాలేజీలు వచ్చాయి. యాదాద్రిలక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని 1800 కోట్లతో ప్రపంచస్థాయి అద్భుతంగా తీర్చిదిద్దిన ఘనత కేసీఆర్ గారిదే. మిషన్ భగీరథ ద్వారా ఫ్లోరోసిస్ పీడను పోగొట్టి ఇంటింటికీ కృష్ణా,గోదావరి జలాలు అందించాం. 24 గంటల ఉచిత విద్యుత్, రైతుబంధు ద్వారా 73 వేల కోట్లు నేరుగా రైతుల ఖాతాల్లో వేసిన చరిత్ర మనది. మిషన్ కాకతీయ,డంప్ యార్డులు,వైకుంఠధామాలు, పల్లె ప్రకృతి వనాలతో మన పల్లెలను జాతీయ స్థాయిలో 30 శాతం అవార్డులు గెలుచుకునేలా తీర్చిదిద్దిన ఏకైక నాయకుడు కేసీఆర్" అని ఆయన గర్వంగా ప్రకటించారు.

కాంగ్రెస్ వేధింపులు - సర్పంచుల పోరాట స్ఫూర్తి

సర్పంచ్ ఎన్నికల్లో గెలిచిన బీఆర్ఎస్ ప్రతినిధులను కాంగ్రెస్ ప్రభుత్వం వేధిస్తోందని, దీనికి భయపడాల్సిన పనిలేదని కేటీఆర్ భరోసా ఇచ్చారు. "కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఇందిరమ్మ ఇళ్లు ఇయ్యనియ్యం, పింఛన్లు ఆపుతాం అని బెదిరిస్తున్నారు. ఇవేమీ మీ అత్త సొత్తో, అబ్బ సొత్తో కాదు.. అవి ప్రజల హక్కులు. రాజ్యాంగం ప్రకారం సర్పంచ్‌లకు ఉన్న అధికారాల ముందు ఏ ఎమ్మెల్యే ఆటలు సాగవు. నూతనకల్ మండలం లింగంపల్లిలో మన కార్యకర్త మల్లయ్య యాదవ్‌ను చంపినా, నల్గొండలో యాదగిరిపై అమానవీయంగా దాడి చేసినా మనోళ్లు మొక్కవోని ధైర్యంతో నిలబడ్డారు. అధికార దుర్వినియోగంతో రీకౌంటింగ్ పేరిట మన గెలుపును దొంగిలించిన 150 గ్రామాల్లో కోర్టుల ద్వారా న్యాయపోరాటం చేస్తాం.

మీరు ధైర్యంగా ఉండండి..

బీఆర్ఎస్ పార్టీ మీకు అండగా ఉంటుంది అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి జగదీష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు పైళ్ల శేఖర్ రెడ్డి, గొంగిడి సునీత, గాదరి కిషోర్ కుమార్, చిరుమర్తి లింగయ్య, బూడిద బిక్షమయ్య గౌడ్, జిల్లా స్థాయి ముఖ్య నాయకులు, వేలాది మంది కార్యకర్తలు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే పంచకర్లకు సమస్యలుపై వినతిపత్రం అందించిన వెన్నల

✍ జయభేరి, పరవాడ:

పరవాడ మండలం వెన్నలపాలెం గ్రామం బండారు అప్పలనాయుడు ఫంక్షన్ హాల్లో జరిగిన మన పల్లెకు మన ఎమ్మెల్యే కార్యక్రమంకి విచ్చేసిన ముఖ్య అతిధిగా విచ్చేసిన ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబుకి వెన్నలపాలెం ఉపసర్పంచ్ వెన్నల సన్యాసిరావు గ్రామ సమస్యలు పై వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఉప సర్పంచ్ వెన్నల సన్యాసిరావు మాట్లాడుతూ గ్రామంలో పంచాయతీకి కేటాయించిన చెత్త వాహనం మరమ్మతులకి గురివ్వాతుండం వలన నూతన వాహనం కేటాయించమని అలాగే ఎన్టీపీసీ సహకారంతో నిర్మించిన వాటర్ ప్లాంట్ మరమ్మతులు గురించి వెన్నలపాలెం నుండి అనకాపల్లి వరకు ప్రజలకు బస్సు సౌకర్యం కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే ని కోరినట్టు తెలియజేసారు దీనిపై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారని అన్నీ సమస్యలకు పరిస్కారం చూపిస్తాను అని హామీ ఇచ్చినట్టు సన్యాసిరావు తెలిపారు.

మాజీ సీఎం వై.యస్ జగన్ ను మర్యాదపూర్వకంగా కలిసిన మాజీ ఎమ్మెల్యే అన్నంరెడ్డి

✍ జయభేరి, పరవాడ:

విజయవాడ వైస్సార్సీపీ కేంద్ర పార్టీ కార్యాలయంలో మాజీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డిని పెందుర్తి మాజీ ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్ రాజ్ కలిశారు. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాలు అన్ని జిల్లాల నుంచి తాడేపల్లి చేరుకున్న సందర్భంగా సంతకాల పత్రాల వాహనాలను గురువారం గవర్నర్ అందజేసేందుకు వైయస్ఆర్సిపి అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి వై.యస్ జగన్మోహన్ రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా వైస్సార్సీపీ కేంద్ర పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్ రాజ్ మర్యాదపూర్వకంగా కలిసి ముందుగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

ఫార్మా కాలుష్యంతో అల్లాడుతున్న గ్రామాన్ని సురక్షిత ప్రాంతానికి తరలించండి

- సీఐటియూ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గని శెట్టి డిమాండ్

✍ జయభేరి, పరవాడ:

ఫార్మా కాలుష్యంలో తీవ్రంగా అల్లాడుతున్న తాడి గ్రామాన్ని సురక్షిత ప్రాంతానికి తరలించాలని సిఐటియు ఆధ్వర్యంలో తాడి గ్రామంలో గురువారం నిరసన కార్యక్రమం చేశారు. ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గని శెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ తాడి గ్రామం లో ప్రజలు కాలుష్య కోరల్లో చిక్కుకొని తీవ్రమైన జబ్బులతో అల్లాడుతున్నారని వెంటనే గ్రామాన్ని తరలించడానికి ప్రభుత్వం చర్యలు చేపట్టాలని గని శెట్టి డిమాండ్ చేశారు. భూగర్భ జలాలు నాశనం అయ్యాయని పర్యావరణం దెబ్బతిన్నదని మంచి గాలికి మంచినీరికి మంచి నేలకి ఈ ప్రాంత ప్రజలు నోచుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. గర్భాలు విచ్ఛమవుతున్నాయని గాఢమైన వాయువులతో ప్రజలు గ్రామంలో ఉండలేని పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అనకాపల్లి జిల్లా పర్యటన సందర్భంగా తాడి గ్రామాన్ని తరలిస్తున్నట్లు స్పష్టమైన ప్రకటన చేయాలని గని శెట్టి డిమాండ్ చేశారు. తాడి గ్రామ ప్రజలకు సురక్షమైన ప్రాంతాలకు గ్రామాన్ని తరలించడానికి జీవో విడుదల చేయాలని గని శెట్టి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు నాగిరెడ్డి సత్యనారాయణ, సిఐటియు నాయకులు ఎస్ వెంకటలక్ష్మి, కుమారి, పార్వతి, లక్ష్మీ, నాయకత్వంలో ఆందోళన చేశారు ఈ సందర్భంగా తాడి గ్రామాన్ని తరలించాలని, కాలుష్యం నుండి ప్రజల ఆరోగ్యాలు కాపాడాలని, నినాదాలు చేశారు.

ఆర్ఎంపి వైద్యుడి ఆత్మహత్య

- ఎస్సై వేధింపులే కారణమని బంధువుల ఆరోపణ

✍ జయభేరి, అల్వాల్ :

అల్వాల్ పోలీస్ స్టేషన్ పరిధిలో దారుణం చోటుచేసుకుంది. అల్వాల్ పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న ఓ ఎస్సై వేధింపులకు తాళలేక ఆర్.ఎం.పి వైద్యుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన కలకలం రేపింది...ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది... గత నెలలో మురహరి గౌడ్ అనే ఆర్.ఎం.పి వద్దకు ఆరోగ్య పరిస్థితి సరిగా లేని రోగి వచ్చాడు. అల్వాల్ లో గౌరవి అనే పేరుతో క్లినిక్ నడుపుతున్న ఆర్ఎంపి మురహరి గౌడ్ వద్దకు సదరు రోగి చికిత్స తీసుకున్నాడు. మెరుగైన వైద్యం కోసం మురహరి అతన్ని మరొక ఆసుపత్రికి పంపడంతో అక్కడ చికిత్స పొందుతూ ఆ వ్యక్తి మృతి చెందాడు. ఆర్.ఎం.పి వైద్యుడు నిర్లక్ష్యం వల్లనే సదరు వ్యక్తి మృతి చెందాడని ఆరోపిస్తూ బంధువులు ఆందోళనకు దిగి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో పోలీసులు విచారణ జరుగుతున్న క్రమంలో ఆర్ఎంపి వైద్యుడు మురహరికి సరైన ధ్రువపత్రాలు లేవని ఇదే ఆసరాగా చేసుకున్న అల్వాల్ పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న ఎస్ఐ రాఘవేందర్ రెడ్డి తనకు పది లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేసినట్లు బంధువులు ఆరోపించారు. తనకు డబ్బులు ఇస్తే కేసు నమోదు చేయాలని హామీ ఇవ్వడంతో ఐదు లక్షలకు బేరం కుదిరినట్లు బంధువులు చెప్పారు. అనంతరం లక్షా 50 వేల రూపాయలు ఎస్ఐ రాఘవేందర్ రెడ్డికి అందజేసినట్లు కుటుంబ సభ్యులకు ఆర్.ఎం.పి డాక్టర్ మురహరి గౌడ్ చెప్పినట్లు తెలిపారు. మిగిలిన డబ్బుల కోసం ఎస్సై వేధింపులు ఎక్కువ కావడంతో మెదక్ జిల్లాలోని ఆయన స్వగ్రామంలో ఆర్ఎంపి మురహరి విషం తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఎస్సై డబ్బుల కోసం వేధింపులకు గురి చేయడం మూలంగానే మురహరి ఆత్మహత్య చేసుకున్నాడని బంధువులు కన్నీరు మున్నీరుగా విలపించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకుని ఎస్ఐపై చర్యలు తీసుకోవాలని బంధువులు డిమాండ్ చేశారు.

రిటేడ్ ఉద్యోగస్తుల కార్యవర్గ సమావేశం

✍ జయభేరి, దేవరకొండ :

దేవరకొండ రిటైర్డ్ ఉద్యోగస్తుల కార్యవర్గ సమావేశం కార్యవర్గ సమావేశం నందు శ్రీమతి పున్న బారతమ్మ వెంకటేశ్వర్లు రిటైర్డ్ హెల్త్ దంపతులు సభ్యత్వం పొంది మొదటి అంతస్తూ భవన నిర్మాణం చూసి సంతోషం చెంది కార్యదర్శి, కోశాధికారి అంకం చంద్రమౌళి, పంగునూరు లింగయ్యలకు రూ. 10,116 అందజేసినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దాతల ఆర్థిక సహకారం వెలకట్టలేనిది అన్నారు. ఈ కార్యక్రమంలో సహా అధ్యక్షులు గంగిడి దామోదర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి కంచర్ల నారాయణ రెడ్డి,కార్యవర్గం సభ్యులు బొలుసాని సత్యనారాయణ, గోగి కర్ ప్రభాకర్,అప్పం వీరయ్య తదితరులు పాలుగొన్నారు అధ్యక్షులు తాడిశెట్టి నరసింహ దాత దంపతులకు కృతజ్ఞతలు తెలియజేసినారు.

కళ్యాణ మండపం నిధులు దుర్వినియోగంపై చర్యలు చేపట్టాలి

- ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబుకు ఫిర్యాదు చేసిన టిడిపి నాయకులు

✍ జయభేరి, పరవాడ:

పరవాడ మండలం వెన్నెల పాలెం గ్రామంలో బండారు అప్పలనాయుడు ఏసీ కళ్యాణ మండపం నిధులు దుర్వినియోగంపై స్థానిక టిడిపి నాయకులు ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబుకు ఫిర్యాదు చేశారు. గురువారం గ్రామంలోని నిర్వహించిన మన పల్లెకు మన ఎమ్మెల్యే కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యేకు స్థానిక ఏసీ కళ్యాణ మండపంలో సభా వేదికపై నిధుల దుర్వినియోగంపై టిడిపి నాయకులు వినత పత్రం అందించారు. కళ్యాణ మండపంలో జరిగిన శుభకార్యాల ద్వారా సుమారు 69 లక్షలు ఆదాయం రాగా కేవలం 47 లక్షలు మాత్రమే పంచాయతీ ఎకౌంట్లో జమ చేశారని మిగిలిన 22 లక్షలు గ్రామ సర్పంచ్ దారి మళ్ళించారని తెలిపారు. నిధుల దుర్వినియోగంపై ఇటీవల అనకాపల్లి కలెక్టరేట్లో జరిగిన స్పందనలో కూడా ఫిర్యాదు చేశామని తెలిపారు. తక్షణమే తమరు స్పందించి దారి మళ్లించిన 22 లక్షలను వెనక్కు రప్పించి గ్రామాభివృద్ధికి వాటిని వినియోగించాలని ఈ సందర్భంగా టిడిపి నాయకులు ఎమ్మెల్యేను కోరారు.అలాగే కళ్యాణ మండపం నిధుల దుర్వినియోగంపై విజిలెన్స్ ఎంక్వయిరీ కూడా చేయించాలని కోరారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు,మాజీ ఎంపీటీసీ పైల సన్యాసిరావు ,భోజంకి అప్పలనాయుడు, లోకిరెడ్డి సన్యాసినాయుడు(అబ్బి), వెన్నెల గిరి,పైల ప్రసాద్,గొంప మారునాయుడు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ నేతల ర్యాలీ

- అక్రమ కేసులతో బీజేపీ భయపెట్టే ప్రయత్నం: కాంగ్రెస్ నేతల ఆరోపణ

✍ జయభేరి, వికారాబాద్ :

వికారాబాద్ పట్టణంలో కాంగ్రెస్ పార్టీ నేతలు, కార్యకర్తలు భారీ ర్యాలీ నిర్వహించారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అక్రమ కేసులు పెట్టి కాంగ్రెస్ పార్టీని భయపెట్టే ప్రయత్నం చేస్తోందని ఈ సందర్భంగా కాంగ్రెస్ నేతలు తీవ్రంగా విమర్శించారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ వెనకడుగు వేయదని వారు స్పష్టం చేశారు. ఈ ర్యాలీలో కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ, రాజకీయ ప్రత్యర్థులపై అక్రమ కేసులు నమోదు చేయడం ద్వారా ప్రజల గొంతు నొక్కే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు. బీజేపీ పాలనలో ప్రజాస్వామ్య విలువలు దెబ్బతింటున్నాయని, దీనికి వ్యతిరేకంగా పోరాటం కొనసాగిస్తామని తెలిపారు. ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ నుండి ఎన్టీఆర్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు . ఈ ర్యాలీలో కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొని నినాదాలు చేస్తూ తమ నిరసన వ్యక్తం చేశారు. ప్రజా సమస్యలపై పోరాడుతూనే, అన్యాయాలకు ఎదురొడ్డి నిలబడతామని కాంగ్రెస్ నేతలు ఈ సందర్భంగా వెల్లడించారు.

గెల్పొందిన సర్పంచ్ లను సన్మానించిన మాజీ ఎమ్మెల్యే

✍ జయభేరి, దేవరకొండ :

దేవరకొండ మండలం షేర్ పల్లి భారీ మెజార్టీతో గెల్పొందిన పద్మ బలరాం నాయక్, కొండమల్లేపల్లి మండలం చింతకుంట గ్రామ సర్పంచ్ బారీ విజయం సాధించిన కావటి వెంకటేష్, చందంపేట మండలం ముడుదండ్ల గ్రామ సర్పంచ్ విజయం సాధించిన ఇస్లావత్ వెంకట్రామ్, గుడిపల్లి గ్రామ సర్పంచ్ బారీ విజయం సాధించిన కూన్ రెడ్డి రాజశేఖర్ రెడ్డి, కొండమల్లేపల్లి మండలం చెన్నారం గ్రామ సర్పంచ్ విజయం సాధించిన రమావత్ తులిసిరాం లను అభినందించి శాలువాలతో సన్మానించిన బిఆర్ఎస్ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్. ఈ కార్యక్రమంలో మాదం రాములు అడ్వకేట్ జక్కుల కొండల్, మాధవాచారి, నర్సిరెడ్డి, పళ్లెం శ్రీను, నవీన్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ చట్టం రద్దుకు కేంద్ర ప్రభుత్వం కుట్ర

- ఉపాధి హామీ చట్టాన్ని రద్దుచేసి పథకంగా మార్చడం దుర్మార్గం

జయభేరి, గార్ల, డిసెంబర్ 18:

ఉపాధి హామీ చట్టం రద్దుకు కేంద్ర ప్రభుత్వం కుట్ర పన్నుతుందని తెలంగాణ గిరిజన సంఘం మహబూబాబాద్ జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు బి.వెంకన్న నాయక్,బి. హరినాయక్ తెలిపారు.కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ చట్టం రద్దుకు చేస్తున్న కుట్రపూరిత వైఖరిని నిరసిస్తూ గురువారం మండల కేంద్రంలో తెలంగాణ గిరిజన సంఘం ఆధ్వర్యంలో సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న అనాలోచితం నిర్ణయం వలన తెలంగాణ రాష్ట్రంలో లక్షలాదిమంది గిరిజనులు ఉపాధికి దూరమై వలసలు వెళ్లే ప్రమాదం ఉందని వారు ఆవేదన వ్యక్తం చేశారు.మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేస్తూ వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్ గార్ అజీవిక మిషన్ 2025 పేరుతో నూతన బిల్లును పార్లమెంటులో ఆమోదం కోసం పెట్టడాన్ని వారు తీవ్రంగా ఖండించారు.గ్రామీణ ప్రాంతాల్లో పేదలు,వ్యవసాయ కార్మికులు,గిరిజనులు,దళితులకు ఉపాధి కల్పించాలనే ఉద్దేశంతో నాటి యుపిఏ ప్రభుత్వం 2005లో ఉపాధి హామీ చట్టాన్ని తీసుకువచ్చిందని గుర్తు చేశారు.ఉపాధి హామీ చట్టం గత మూడు దశాబ్దాలుగా కోట్లాదిమంది పేదలు, గిరిజనులు,దళితులు, వ్యవసాయ కార్మికుల జీవన ప్రమాణాలు మెరుగుపరిచేందుకు ఎంతగానో దోహద పడిందని అన్నారు.ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేస్తూ పథకం రూపంలో మార్చడం కేంద్రలోని బీజేపీ ప్రభుత్వం ఆర్ఎస్ఎస్,భూస్వామ్య మనువాదనికి నిదర్శనమని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ చట్టం స్థానంలో తెస్తున్న నూతన ఉపాధి పథకాన్ని వ్యతిరేకించాలని, ఉపాధికి గ్యారెంటీ ఇచ్చే పాత చట్టాన్ని అమలు చేసేందుకు కేంద్ర బిజెపి ప్రభుత్వంపై పోరాడాలని వారు పిలుపునిచ్చారు.

సత్యమేవ జయతే! న్యాయమే గెలిచింది..!

- ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

జయభేరి, షాద్ నగర్, డిసెంబర్ 18 :

రంగా రెడ్డి జిల్లా షాద్ నగర్ నేషనల్ హెరాల్డ్ కేసులో తమ పార్టీ అగ్రనేతలు సోనియాగాంధీ, రాహుల్ గాంధీ పై ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ (ఈడి) దాఖలు చేసిన ఛార్జిషీటును దిల్లీ కోర్టు పరిగణనలోకి తీసుకోకపోవడం భారతీయ జనతా పార్టీకి చెంపపెట్టు అని షాద్ నగర్ ఎమ్మెల్యే ,ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు. నేషనల్ హెరాల్డ్ కేసులో సోనియా, రాహుల్లకు మంగళవారం ఊరట లభించడంతో కాంగ్రెస్ దేశవ్యాప్తంగా భాజపా కార్యాలయాల ఎదుట నిరసనలు చేపట్టింది. ప్రతీకార రాజకీయాల కోసం దర్యాప్తు సంస్థలను మోదీ సర్కారు వాడుకుంటోందని ఆరోపించారు. దాని తీరుపై పార్లమెంటు లోపల, వెలుపల పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా డీసీసీ అధ్యక్షుడు చల్లా నరసింహ రెడ్డి,కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రామ్ రెడ్డి,షాద్ నగర్ నియోజకవర్గానికి చెందిన మండల పార్టీ అధ్యక్షులు కృష్ణా రెడ్డి,శ్రీకాంత్ రెడ్డి, జంగా నర్సింహులు, సుదర్శన్ గౌడ్, గూడ వీరేష్, మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్, నేతలు జితేందర్ రెడ్డి, నర్సప్ప గూడ కృష్ణ, శివ, మల్లేష్, దయానంద్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో షాబాద్ డిప్యూటీ సర్పంచ్ కు సన్మానం

జయభేరి, షాద్ నగర్, డిసెంబర్ 18 :

రంగారెడ్డి జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు గందె సురేష్ ఆధ్వర్యంలో షాబాద్ డిప్యూటీ సర్పంచ్ గా ఎన్నికైన దండు రాహుల్ గుప్తాను ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా మహాసభ అధ్యక్షులు గందె సురేష్ మాట్లాడుతూ; ఆర్యవైశ్య యువత రాజకీయాల్లో రాణించాలని దానికి నిదర్శనంగా రాహుల్ గుప్తాను కొనియాడారు. షాబాద్ అభివృద్ధికి రాహుల్ గుప్తా పాటుపడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో షాబాద్ మండల అధ్యక్షులు సాయిరాం, ఫరూక్ నగర్ మండల అధ్యక్షుడు ఎల్కుర్తి నారాయణ, మాజీ మండల అధ్యక్షుడు హన్మరి మురళీధర్, జిల్లా మెంబర్షిప్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్, జిల్లా యువజన సంఘం కోశాధికారి సామాజికవేత్త నీల రవీందర్, జిల్లా కమిటీ మెంబర్లు, బండారు శంకర్, గజవాడ యశ్వంత్ రాజ్, శివ కరుణాకర్, తదితరులు పాల్గొన్నారు.

విజయవాడలో చిన్నారుల విక్రయాల ముఠా అరెస్టు

జయభేరి, విజయవాడ :

ఢిల్లీ, యూపీ నుంచి నెలల వయసున్న పిల్లలను తెచ్చి విక్రయిస్తున్న ముఠాను పోలీసులు పట్టుకున్నారు. ముఠా నుంచి ఐదుగురు శిశువులను స్వాధీనం చేసుకున్నారు. శిశువులను రూ.3 లక్షల నుంచి రూ.5 లక్షలకు అమ్ముతున్నట్లు సమయాచారం. గతంలో అరెస్టు చేసిన బండి సరోజ ముఠానే శిశువులను విక్రయిస్తున్నట్లు గుర్తించారు. ముఠాలో ఆరుగురు మహిళలు, ఏడుగురు పురుషులను అరెస్టు చేసారు. నిందితులు విజయవాడ, పాయకాపురం, గుంటూరు, నరసరావుపేట ప్రాంతాలవారు ఉన్నట్లు గుర్తించారు. ఐదుగురు శిశువులను ఐసీడీఎస్ కేంద్రానికి తరలించారు.

ఉబిలో కూరుకుపోయిన తెలంగాణ విద్యుత్ సంస్థలు

- తెలంగాణ రాష్ట్రంలో 5,15,000 ఇండ్లకు ప్రధానమంత్రి సౌభాగ్యయోజన కింద కరెంట్
- ఎన్డీపీసీ ఆధ్వర్యంలో తెలంగాణలో 4000 మెగావాట్ల విద్యుదుత్పత్తికి కేంద్రం నిర్ణయం
- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

జయభేరి, హైదరాబాద్:

ఇవాళ విద్యుత్.. చాలా కీలకమైన రంగంగా ఉంది. మనిషి మనుగడకు, వ్యవస్థల మనుగడకు విద్యుత్ చాలా కీలకమైనది. విద్యుత్ ఓ ప్రాథమిక అవసరంగా మారిందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. దీనికి తగ్గట్లుగానే.. డిమాండ్ కూడా ప్రపంచవ్యాప్తంగా పెరుగుతోంది. పవర్ జనరేషన్, పవర్ డిస్ట్రిబ్యూషన్ సమర్థవంతంగా నిర్వహించాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వాలపై ఉంది. 11 ఏళ్లుగా మోదీ ప్రభుత్వం.. విద్యుదుత్పత్తి, విద్యుత్ సరఫరాపై సమర్థవంతంగా పనిచేస్తోంది. దేశంలో విద్యుదుత్పత్తిలో 74% బొగ్గు రంగం ద్వారా (థర్మల్ పవర్) జరుగుతోంది. మరెంత డిమాండ్ పెరిగినా.. తగ్గట్లుగా బొగ్గు అందజేసేందుకు మా మంత్రిత్వ శాఖ సిద్ధంగా ఉంది. తెలంగాణలో, ఏపీలో.. పారిశ్రామిక, గృహ, వ్యవసాయ అవసరాలకు విద్యుత్ కొరత ఉన్న విషయం మనకు తెలుసు. 11 ఏళ్లుగా మోదీ గారి నాయకత్వంలో ఈ సమస్యల్లేకుండా కేంద్రం అన్ని రాష్ట్రాలతో సమన్వయం చేసుకుంటూ ముందుకెళ్తోందని అన్నారు. వన్ నేషన్, వన్ గ్రిడ్ పేరుతో.. దేశంలో ఎక్కడ విద్యుదుత్పత్తి జరిగినా.. ఇతర రాష్ట్రాలకు దీన్ని సరఫరా చేసే విధంగా పనిచేస్తున్నాం. ఇంటిగ్రేటెడ్ పవర్ డెవలప్ మెంట్ స్కీమ్ ను కేంద్రం ప్రవేశపెట్టింది. తెలంగాణలోనూ విద్యుత్ సరఫరాకు అవసరమైన సహాయాన్ని కేంద్రం అందిస్తోంది. తెలంగాణ రాష్ట్రంలో 5,15,000 ఇండ్లకు ప్రధానమంత్రి సౌభాగ్యయోజన కింద కరెంట్ అందిస్తున్నాం. ఉజాల పథకం కింద.. గృహ వినియోగదారులకు 28 లక్షల ఎల్ ఈడీ బల్బులను కేంద్రం అందించింది. 3,14,000 ఎల్ ఈడీ ట్యూబ్ లైట్లు ఇచ్చాం. నేషనల్ స్ట్రీట్ లైట్ ప్రోగ్రాంలో భాగంగా.. తెలంగాణకు కేంద్రం సంపూర్ణ సహకారం అందించింది. ఎన్టీపీసీ ఆధ్వర్యంలో తెలంగాణలో 4000 మెగావాట్ల విద్యుదుత్పత్తికి కేంద్రం నిర్ణయం తీసుకుంది. మొదటి విడతలు 1600 మెగావాట్ల విద్యుదుత్పత్తికి రూ.11వేల కోట్లను కేంద్రం వెచ్చించింది. ఇవి ప్రజలకు సేవలందిస్తున్నాయి. మరో 2,400 మెగావాట్లకు పనులు జరుగుతున్నాయి. ప్రహ్లాద్ జోషితో మాట్లాడి పీఎం కుసుమ్ కింద.. తెలంగాణకు 20 లక్షల పంప్ సెట్లను అందించాం. తెలంగాణలో మొదటిసారి 100 మెగావాట్ల ఫ్లోటింగ్ పవర్ ప్లాంట్ ఏర్పాటుచేసాం. 176 మెగావాట్ల సోలార్ పవర్ ప్లాంట్లు కూడా త్వరలోనే పూర్తిచేస్తున్నాం. తెలంగాణ రాష్ట్రానికి అన్నిరకాలుగా.. విద్యుత్ సంబంధిత అంశంలో సహకారం అందించేందుకు సిద్ధంగా ఉన్నాం. కానీ ఇవాళ తెలంగాణ రాష్ట్రంలో విద్యుదుత్పత్తి సంస్థలు, విద్యుత్ పంపిణీ సంస్థలు.. ఇవాళ నష్టాల ఊబిలో కూరుకుపోవడం దురదృష్టకరమని అన్నారు.

వేలకోట్ల రూపాయల అప్పుల భారం ఈ విద్యుత్ సంస్థలు మోయలేక.. వాటి నడ్డి విరుగుతోంది. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి.. విద్యుత్ సంస్థల దయనీయ పరిస్థితి గురించి.. ఆర్థిక మంత్రి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క శ్వేతపత్రాన్ని విడుదల చేశారు. వివిధ విద్యుత్ విభాగాలు, డిస్కంలు చెల్లించాల్సిన అప్పు.. 30వేల కోట్లకు పైగా ఉందని వారు చెప్పారు. కానీ ఇవాళ ఒక్క.. సింగరేణి సంస్థకే.. దాదాపు 47వేల కోట్ల రూపాయలు.. విద్యుత్ సంస్థలు బాకీ పడ్డాయి. రాష్ట్రంలో విద్యుత్ సంస్థలు.. ఆర్థికంగా సాధించిన అప్పుల ప్రగతి చాలా అద్భుతంగా ఉంది. రాష్ట్రంలో విద్యుత్ డిమాండ్ రోజురోజుకూ పెరుగుతోంది.. ఇదే సమయంలో.. విద్యుదుత్పత్తి సంస్థల అప్పులు కూడా పెరుగుతున్నాయి. భట్టి విక్రమార్క, తెలంగాణలో లక్ష మెగావాట్ల పవర్ డిమాండ్ పెరుగుతోందన్నారు. కానీ దీనికి తగ్గట్లుగా.. విద్యుదుత్పత్తి, విద్యుత్ పంపిణీకి అవసరమైన మౌలికవసతులు రాష్ట్రంలో లేవు.

ఒకపూట వర్షం వస్తే.. తెలంగాణలో, హైదరాబాద్ తో సహా.. కరెంట్ కట్ అవడం చూస్తున్నాం. పదేళ్లపాటు బీఆర్ఎస్ ప్రభుత్వం, రెండేళ్లుగా కాంగ్రెస్ ప్రభుత్వం.. ఎలాంటి నిర్మాణాత్మకమైన చర్యలు తీసుకోలేదు. రాష్ట్ర ప్రభుత్వం.. విద్యుత్ సంస్థలకు కనీస సహకారం కూడా అందించడం లేదు. అంతర్జాతీయ సంస్థలు పెట్టుబడులు పెట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. రైజింగ్ తెలంగాణ సమ్మిట్ లో అన్నారు. కానీ ఈ దిశగా రాష్ట్రప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోలేదు. ఈ బడ్జెట్ లో రూ.21వేల కోట్లను మాత్రమే విద్యుత్ రంగానికి కేటాయించారు. ఇందులోనూ.. మెజారిటీ ఉచితపథకాలకు కేటాయించారు. త బకాయిల సంగతేంటో.. తెలియడం లేదు. నిధుల లేమి కారణంగా.. వివిధ విద్యుత్ ప్రాజెక్టులు ముందుకు పడటం లేదు. ఉద్యోగస్థుల జీతభత్యాల పరిస్థితి చాలా దయనీయంగా ఉంది. ఇటీవల.. క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీని తెలంగాణ ప్రభుత్వం ప్రకటించింది. 2030 నాటికి 20వేల మెగావాట్లు, 2035 నాటికి 40వేల మెగావాట్ల రెన్యూవబుల్ ఎనర్జీని ఉత్పత్తి చేస్తామన్నారు. కానీ ఈ దిశగా ఎటువంటి చర్యలు తీసుకోవడంలేదని అన్నారు.

హైదరాబాద్ గ్లోబల్ హబ్ గా మారాలని అందరం కోరుకుంటున్నాం. ఈ ప్రయత్నంలో విద్యుత్ ఓ కీలకమైన అంశం. కానీ రాష్ట్ర ప్రభుత్వం మాత్రం కనీస చర్యలు కూడా ఈ దిశగా తీసుకోవడం లేదు. తెలంగాణ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీల రేటింగ్స్ కూడా చాలా తక్కువగా ఉన్నాయి. మరో డిస్కం సంస్థను ఏర్పాటుచేస్తాం. దీని ద్వారా.. ఉచిత పథకాలకు విద్యుత్ ఇస్తాం అని రాష్ట్రప్రభుత్వం చెబుతోంది. పారిశ్రామిక, గృహ అవసరాలకు, వాణిజ్య అవసరాలకు.. ఈ డిస్కం ద్వారా విద్యుత్ అందిస్తామంటోంది. దీని పేరుతో మరిన్ని అప్పులు తీసుకోవడమే తప్ప.. ఇందులో చిత్తశుద్ధి లేదు. జెన్కోకు ఉన్న 26వేల కోట్ల బకాయిలను, మరో 9వేల కోట్ల రూపాయల ప్రతిపాదిత రుణాలను.. కొత్త డిస్కంకు బదిలి చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. పవర్ జనరేషన్ విషయంలో ప్రభుత్వం బాధ్యతగా వ్యవహరించడంలేదు. కార్యాచరణ లేదు. రూ.47వేల కోట్ల బకాయిలు సింగరేణికి చెల్లించని కారణంగా.. సింగరేణి సంస్థ.. డిస్ట్రిక్ట్ మినరల్ ఫౌండేషన్ ట్రస్ట్ (DMF)కు నిధులు సమకూర్చలేకపోతోందని అన్నారు. మైనింగ్ ప్రభావిత ప్రాంతాల్లో.. స్వచ్ఛమైన తాగునీటిని అందించడం, ఉపాధి, వ్యవసాయ అవకాశాలను మెరుగుపరిచేందుకు డీఎంఎఫ్ ద్వారా వీలుంటుంది. దీంతో సింగరేణి ప్రభావిత ప్రాంతాల్లో ప్రజాసంక్షేమ కార్యక్రమాలకు విఘాతం కలుగుతోంది.కార్మికులు తమ రక్తాన్ని చెమటగా మార్చి.. పగలు, రాత్రి శ్రమిస్తే.. వారు కష్టార్జితాన్ని ఇవాళ రాష్ట్ర ప్రభుత్వం తీసుకుని.. తిరిగి చెల్లించడం లేదు. దీనిపై సీఎం వెంటనే స్పందించి.. కార్మికుల డబ్బును వారికే తిరిగి ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాను. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం ప్రకారం రామగుండంలో 4వేల మెగావాట్ల విద్యుదుత్పత్తికి కేంద్రం పనిచేస్తోంది. ఇప్పటికే 1600 మెగావాట్ల పనులు పూర్తయి.. ప్రజలకు సేవలందిస్తోంది. కానీ మిగిలిన 2400 మెగావాట్ల విద్యుత్ కోసం NTPC సిద్ధంగా ఉన్నా.. రాష్ట్ర ప్రభుత్వం PPA (పవర్ పర్చేస్ అగ్రిమెంట్) చేసుకోవడం లేదు. రామగుండం, మక్తల్, పాల్వంచల్లో మూడు పవర్ ప్లాంట్లు పెడతామని రాష్ట్ర ప్రభుత్వం చెబుతోంది. NTPC మేం విద్యుదుత్పత్తి చేస్తే రాష్ట్రప్రభుత్వంపై ఆర్థిక భారం పడదు. కేవలం పవర్ పర్చేస్ అగ్రిమెంట్ చేసుకుంటే చాలు. కానీ.. ఎందుకు రాష్ట్ర ప్రభుత్వం ఇలా ఆలోచిస్తోందో అర్థం కావడం లేదని అన్నారు. పార్టీ ఫిరాయింపుల అంశంలో స్పీకర్ నిర్ణయంపై కిషన్ రెడ్డి మాట్లాడుతూ టీవీల ముందు, ప్రజల ముందు కొందరు ఎమ్మెల్యేలు పార్టీలు మారినట్లు స్పష్టం చేశారు. కాంగ్రెస్ కు అనుకూలంగా ప్రచారం చేశారు. ఇన్ని ఆధారాలున్నా.. వారు పార్టీ మారలేదని స్పీకర్ చెప్పడం విచారకరమని అన్నారు. నాడు బీఆర్ఎస్, నేడు కాంగ్రెస్ పార్టీలు.. ఏ విధంగా నిబంధనలను నీరుగారుస్తున్నాయో కనబడుతోంది. నాడు కాంగ్రెస్ గుర్తుపై గెలిచిన వారికి బీఆర్ఎస్ మంత్రి పదవులు ఇచ్చింది. ఇవాళ కాంగ్రెస్ కూడా అదే దారిలో నడుస్తోంది. ఈ రెండు పార్టీలు చట్టాన్ని అపహాస్యం చేస్తున్నాయి. రాహుల్ గాంధీ.. రాజ్యాంగాన్ని చేతులో పట్టుకుని తిరగడం కాదు.. తెలంగాణలో.. ఏ విధంగా రాజ్యాంగాన్ని అవమానం చేస్తున్నారో చూసి చర్యలు తీసుకోవాలి. రాజ్యాంగాన్ని తెలంగాణలో అమలు చేసి చూపించాల్సిన బాధ్యత వుంది.

తూముకుంట పేరు మార్చవద్దు

జయభేరి, తూముకుంట :

మేడ్చల్ జిల్లాలోని తూముకుంట జిహెచ్ఎంసి కార్యాలయానికి నూతన నామకరణాన్ని గ్రామస్తులంతా వ్యతిరేకిస్తూ ఏదైతే పాత పేరుతో జిహెచ్ఎంసి కార్యాలయం తమ కార్యకలాపాలను కొనసాగించాలని గ్రామస్తులంతా డిప్యూటీ కమిషనర్ జ్యోతి కీ వినతి పత్రం అందజేశారు. పార్టీలకు అతీతంగా గ్రామస్తులందరు ఈ గ్రామానికి ఇదే నామకరణంతో తమ సేవలను అందజేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో శివారెడ్డి, శ్రీశైలం యాదవ్, దినేష్, ప్రశాంత్ సాయి గౌడ్. ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

చార్మినార్ జోన్ లో శంషాబాద్ మున్సిపాలిటీ విలీనం చేయొద్దు

జయభేరి, రాజేంద్రనగర్ :

ప్రభుత్వం చార్మినార్ జోన్ లో శంషాబాద్ మున్సిపాలిటీ విలీనం చేయొద్దంటూ బిజెపి నాయకులు డిమాండ్ చేసారు. బీజేవైఎం రాష్ట్రనాయకుడు బైతి శ్రీధర్ యాదవ్, మాజీ జిల్లా అధ్యక్షుడు నంద కిషోర్ మాట్లాడుతూ జనాభా ప్రతిపాదికన ఎక్కువగా ఉన్న ఈ ప్రాంతాన్ని విడదీసి పాలిస్తున్నారన్నారు. చార్మినార్ ప్రాంతంలో 15 వేల మంది ఓటర్లకే ఒక కార్పొరేటర్ ను నిర్ణయిస్తే, ఇక్కడ మాత్రం 30000 పైనే కార్పొరేటర్కు జనాభా ప్రతిపాదించిన పాటించడం ఏ వరకు సమంజసమని అంటున్నారు . శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం పేరుకే కానీ దానివల్ల శంషాబాద్ కు ఎలాంటి ఉపయోగం లేదన్నారు. శంషాబాద్ మున్సిపాలిటీకి ఎయిర్ పోర్ట్ నుంచి ఒక రూపాయి టాక్స్ కూడా రాదు. శంషాబాద్ ను ఆర్థికంగా వెనుకబడిన ప్రాంతం. శంషాబాద్ ను ప్రత్యేక జోనుగా ఏర్పాటు చేయాలని అన్నారు.

కొనసాగుతున్న సాహి ఎక్స్పోర్ట్ కంపెనీ కార్మికుల ధర్నా

జయభేరి, నాచారం :

సాహి ఎక్స్పోర్ట్ కంపెనీ కార్మికుల ధర్నా 11వ రోజుకు చేరింది. హైదరాబాద్ నాచారంలో సాయి ఎక్స్పోర్ట్ కంపెనీ కార్మిక మహిళలు తమకు 16 వేల జీతం చెల్లించాలని డిమాండ్ చేస్తూ గత 11 రోజులుగా రోడ్డుపైన ధర్నా చేస్తున్నారు. 15 సంవత్సరాలుగా కంపెనీ కోసం నిరంతరం పనిచేస్తున్న మాకు జీతాలు పెంచకుండా నానా ఇబ్బందులు పెడుతున్నారని ఇబ్బందులను భరించలేక రోడ్డుపైన ధర్నా చేస్తున్నామని మహిళా కార్మికులు తమ ఆవేదన వ్యక్తం చేశారు. సాహి కంపెనీ యాజమాన్యం మహిళా కార్మికులకు వేతనాలు పెంచకుంటే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమం చేస్తామని కార్మిక సంఘాల నాయకులు డిమాండ్ చేశారు ధర్నాలో భాగంగా మహిళ కార్మికురాలు ఎండ తీవ్రం కావడంతో మహిళ కళ్ళు తిరిగి పడిపోవడంతో 108 లో ఆసుపత్రికి తరలించారు.

నిరసనల మధ్య వీబీజీ రామ్ జీ బిల్లు ఆమోదం

జయభేరి, న్యూఢిల్లీ, డిసెంబర్ 18 :

లోక్సభలో తీవ్ర వ్యతిరేకత మధ్య వీబీజీ రామ్ జీ బిల్లు ఆమోదం పొందింది. బిల్లు ఆమోదంపై ప్రతిపక్షాలు తీవ్రంగా నిరసన తెలిపాయి, బిల్లు పత్రాలను చింపి విసిరేశాయి. పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. దీంతో సభను రేపటికి వాయిదా వేశారు స్పీకర్. భారత్ గ్యారెంటీ ఫర్ ఎంప్లాయ్మెంట్ అండ్ లైవ్లీహుడ్ మిషన్ (గ్రామీణ) బిల్లు, అంటే VB-G రామ్ జీపై వ్యవసాయ మంత్రి శివరాజ్ సింగ్ లోక్సభలో స్పందించారు. ఈ సమయంలో ప్రతిపక్షాలు బిల్లుకు వ్యతిరేకంగా నినాదాలు చేశాయి. ప్రతిపక్ష ఎంపీలు వెల్లోకి దూసుకువచ్చి కాగితాలు విసిరారు. శివరాజ్ సింగ్ చౌహాన్ మాట్లాడుతూ, 'మేము ఎవరినీ వివక్ష చూపడం లేదు, బాపూ మాకు ప్రేరణ, ఆయన చాలా భక్తి భావం ఉంది. దేశం మొత్తం మాకు ఒకటే. దేశం మాకు కేవలం భూమి ముక్క కాదు.

మా ఆలోచనలు సంకుచితమైనవో, పరిమితమైనవో కావు.'కాంగ్రెస్ ఎంపీ కేజీ వేణుగోపాల్ స్పీకర్ను ఉద్దేశించి ఈ బిల్లును ఏదైనా స్టాండింగ్ కమిటీకి లేదా జాయింట్ పార్లమెంటరీ కమిటీకి పంపాలని కోరారు. అయితే, ఈ బిల్లుపై 14 గంటలకుపైగా చర్చ జరిగిందని చెబుతూ లోక్సభ స్పీకర్ ఈ అభ్యర్థనను తిరస్కరించారు. ఈలోగా, ప్రతిపక్షాలు నినాదాలు చేయడం ప్రారంభించినప్పుడు, కేంద్ర వ్యవసాయ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ చర్చను కొనసాగించాలని కోరారు.మంత్రి శివరాజ్ సింగ్ మాట్లాడుతూ, 'ఎన్ని పథకాలకు నెహ్రూ కుటుంబం పేరు పెట్టారు. రాజీవ్ పేరు మీద 55 రాష్ట్ర ప్రభుత్వ పథకాలకు పేర్లు పెట్టారు. 74 రోడ్లకు రాజీవ్ పేరు, 15 నేషనల్ పార్కులకు నెహ్రూ పేరు పెట్టారు. పేరు పెట్టే పిచ్చి కాంగ్రెస్కే ఉంది.'కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ డిసెంబర్ 16న మాట్లాడుతూ, తాము ఈ బిల్లును వ్యతిరేకిస్తున్నామని, ప్రతి పథకం పేరు మార్చే పిచ్చి అర్థం కావడం లేదని తెలిపారు.

దీనికి ముందు బుధవారం లోక్సభలో VBG RAMG బిల్లుపై 14 గంటల చర్చ జరిగింది. అర్ధరాత్రి 1:35 గంటల వరకు సభ కొనసాగింది, ఇందులో 98 మంది ఎంపీలు పాల్గొన్నారు. ప్రతిపాదిత చట్టాన్ని స్టాండింగ్ కమిటీకి పంపాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేశాయి. ఇది 20 ఏళ్ల నాటి MGNREG చట్టానికి బదులుగా వస్తుంది.

అందరికీ చెప్పాల్సిన కథ

అగ్ర హీరో విజయ్ దేవరకొండ 'రౌడీ జనార్దన్' (వర్కింగ్ టైటిల్) చిత్రం ప్రస్తుతం షూటింగ్‌ను జరుపుకుంటున్నది. రవి కిరణ్ కోలా దర్శకత్వంలో రూపొందుతున్న ఈ చిత్రానికి దిల్ రాజు, శిరీష్ నిర్మాతలు. కోనసీమ నేపథ్యంలో సాగే ఈ రూరల్ యాక్షన్ డ్రామాను పాన్ ఇండియా స్థాయిలో తెరకెక్కిస్తున్నారు. ఈ చిత్రానికి సంబంధించిన తాజా అప్‌డేట్ వెలువడింది. ఈ నెల 22న టైటిల్ గ్లింప్స్‌ను విడుదల చేయబోతున్నారు. ఈ నేపథ్యంలో గురువారం డైరెక్టర్ నోట్ పేరిట ప్రోమోను విడుదల చేశారు. ఇందులో దర్శకుడి దృక్కోణంలో హీరో పాత్రను, అతని గతాన్ని పరిచయం చేశారు. 'ఒక మనిషి గురించి ఎప్పటి నుంచో ఈ కథ చెప్పాలనుకుంటున్నా. నా జ్ఞాపకాల్లో అతను ఉన్నాడు. చిన్నప్పటి నుంచి అతన్ని చూస్తూ పెరిగా. అతన్ని ఎంత ప్రేమించానో అంతే ద్వేషించాను. అతనిది అందరికీ చెప్పాల్సిన కథ. మీకు కూడా అతన్ని పరిచయం చేస్తాను.' అంటూ దర్శకుడు వాయిస్ ఓవర్‌తో రిలీజ్ చేసిన ఈ ప్రోమో ఆకట్టుకుంటున్నది. రక్తమోడుతున్న విజయ్ దేవరకొండ చేతిని చూపిస్తూ ప్రోమోను ముగించిన తీరు కథపై ఆసక్తిని పెంచేలా ఉంది.

హారర్ థ్రిల్లర్‌లో రామ్?

ఇటీవల 'ఆంధ్రకింగ్ తాలూకా' చిత్రంలో ప్రేక్షకుల ముందుకొచ్చారు హీరో రామ్. ఆ సినిమా బాక్సాఫీస్ వద్ద ఆశించిన ఫలితాన్ని సాధించలేకపోయింది. గత కొంతకాలంగా కెరీర్‌లో హిట్ కోసం ఎదురుచూస్తున్నారు రామ్. ఈ నేపథ్యంలో ఆయన తన పంథాను మార్చుకొని తొలిసారి ఓ హారర్ థ్రిల్లర్ చిత్రానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని తెలిసింది. కిషోర్ గోపు దర్శకత్వం వహించనున్న ఈ చిత్రాన్ని ఆర్కా మీడియా సంస్థ నిర్మించనుందని సమాచారం. ఈ సినిమా కథా రూపకల్పనలో రామ్ కూడా భాగమయ్యారని, రెగ్యులర్ ఫార్మాట్‌కు భిన్నమైన ఈ కథపై ఆయన ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని ఫిల్మ్ నగర్ టాక్. జనవరిలో తొలివారంలో ఈ సినిమాకు సంబంధించిన అధికారిక ప్రకటన వెలువడుతుందని, అదే నెలాఖరులో షూటింగ్ ప్రారంభమవుతుందని వార్తలొస్తున్నాయి.



సౌదామిని గమ్యం..

'ఇందులో నా పాత్ర పేరు సౌదామిని. డాక్టర్ కావాలనేది తన కోరిక. అయితే గుర్రం పాపిరెడ్డి పరిచయంతో తన కథంతా మారిపోతుంది. డాక్టర్ కావాలనుకున్నది కాస్తా నర్సుగా పనిచేస్తుంటుంది.' అని తెలిపింది కథానాయిక ఫరియా అబ్దుల్లా. నరేష్ అగస్త్యకు జంటగా ఆమె నటించిన డార్క్ కామెడీ మూవీ 'గుర్రం పాపిరెడ్డి'. మురళీ మనోహర్ దర్శకుడు. వేణు సద్ది, అమర్ బురా, జయకాంత్(బాబీ) నిర్మాతలు. శుక్రవారం(నేడు) ఈ సినిమా విడుదల కానున్నది. ఇందులో కోర్టు సీన్ హైలైట్‌గా నిలుస్తుందనీ, మేమంతా డిఫరెంట్ గెటప్పులతో కోర్టుకు అటెండ్ అవుతామని, జడ్జిగా బ్రహ్మానందం నటించారని, కడుపు చెక్కలయ్యేలా ఆ సన్నివేశం ఉంటుందని ఫరియా చెప్పారు. 'జాతి రత్నాలు'లో చిట్టి పాత్రకూ, ఇందులోని సౌదామిని పాత్రకూ పొంతన ఉండదు. భిన్నమైన గెటప్స్‌లో ఇందులో కనిపిస్తా. అరుదుగా మాత్రమే లభించే పాత్ర ఇది. దర్శకుడు మురళీమనోహర్ పాషన్‌తో సినిమా చేశారు. స్క్రిప్ట్‌లో ఉన్న వినోదాన్ని అంతే గొప్పగా తెరపైకి తీసుకొచ్చారాయన. ఈ సినిమా కోసం ప్రమోషనల్ సాంగ్ చేశా. నాతోపాటు పనిచేసిన అందరికీ ఈ సినిమా మంచి పేరు తెచ్చిపెడుతుంది.' అని నమ్మకం వెలిబుచ్చింది ఫరియా అబ్దుల్లా.

నిధి అగర్వాల్ పట్ల అభిమానుల దురుసు ప్రవర్తన..

హీరోయిన్ నిధి అగర్వాల్‌తో కొందరు అభిమానులు ప్రవర్తించిన తీరు ఇప్పుడు టాలీవుడ్‌లో తీవ్ర చర్చకు దారి తీసింది. ఈ ఘటనపై సింగర్ చిన్మయి సహా పలువురు సినీ ప్రముఖులు స్పందిస్తూ అభిమానుల ప్రవర్తనను తీవ్రంగా ఖండిస్తున్నారు. బుధవారం (డిసెంబర్ 17) హైదరాబాద్‌లో జరిగిన 'ది రాజా సాబ్' సినిమా పాటల విడుదల కార్యక్రమంలో ఈ దుర్ఘటన చోటు చేసుకుంది. ఒక ప్రైవేట్ మాల్‌లో నిర్వహించిన 'సహానా సహానా..' పాట విడుదల ఈవెంట్‌కు హీరోయిన్ నిధి అగర్వాల్ హాజరయ్యారు. అయితే కార్యక్రమానికి భారీ సంఖ్యలో అభిమానులు తరలిరావడంతో పరిస్థితి ఒక్కసారిగా అదుపు తప్పింది. నిధి అగర్వాల్‌తో ఫోటోలు దిగేందుకు అభిమానులు ఒకేసారిగా ఎగబడ్డారు. ఈ క్రమంలో కొంతమంది ఆమెతో అసభ్యకరంగా, దురుసుగా ప్రవర్తించారని తెలుస్తోంది. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేశారు. సరైన అనుమతులు లేకుండా ఈవెంట్ నిర్వహించారనే ఆరోపణలతో మాల్ యాజమాన్యం, ఈవెంట్ నిర్వాహకులపై కూడా కేసులు నమోదు చేసినట్లు సమాచారం. ఈ ఘటనపై నిధి అగర్వాల్ ఇప్పటివరకు అధికారికంగా స్పందించలేదు. అయితే ఆమె పట్ల అభిమానులు ప్రవర్తించిన తీరును సోషల్ మీడియాలో అనేక మంది తీవ్రంగా ఎండగడుతున్నారు. మహిళా సెలబ్రిటీల భద్రతపై మరోసారి చర్చ మొదలవగా, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని సినీ వర్గాలు, అభిమానులు డిమాండ్ చేస్తున్నారు.

మగధీర స్థాయి విజయాన్ని చాంపియన్ సాధించాలి

'నాతోపాటు ఎంతోమందిని హీరోలుగా నిలబెట్టిన వైజయంతీ సంస్థలో రోషన్ సినిమా చేయడం ఆనందంగా ఉంది. రోషన్ హాలీవుడ్ హీరోలా, యూరోపియన్ లుక్‌తో ఉంటాడు. నా రెండో సినిమా 'మగధీర' ఎంత హిట్ అయ్యిందో, తన రెండో సినిమా 'చాంపియన్' అంత విజయం సాధించాలని కోరుకుంటున్నా. ట్రైలర్ చూస్తే 'లగాన్' గుర్తొచ్చింది. 1940ల కాలాన్ని అద్భుతంగా చూపించారు. రోషన్‌లో మెచ్యూర్డ్ ఆర్టిస్టు కనిపించాడు. బిగ్ స్క్రీన్‌మీద చూడాలని ఆశగా ఉంది. 25న అందరం చూద్దాం.' అని అగ్రహీరో రామ్‌చరణ్ అన్నారు. రోషన్ హీరోగా రూపొందుతున్న పీరియాడిక్ స్పోర్ట్స్ డ్రామా 'ఛాంపియన్'. అనస్వర రాజన్ కథానాయిక. ప్రదీప్ అద్వైతం దర్శకుడు. స్వప్న సినిమా, ఆనంది ఆర్ట్ క్రియేషన్స్, కాన్సెప్ట్ ఫిల్మ్స్ కలిసి నిర్మిస్తున్న ఈ చిత్రం ఈ నెల 25న గ్రాండ్‌గా విడుదల కానున్నది.

ఈ సందర్భంగా గురువారం నిర్వహించిన ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌కి అతిథిగా విచ్చేసిన రామ్‌చరణ్ పై విధంగా స్పందించారు. రోషన్ మాట్లాడుతూ 'తొలి సినిమా తర్వాత మూడేళ్లు గ్యాప్ తీసుకున్నాను.. ఇక ఆగను. ఈ సినిమాను నాకిచ్చిన దర్శకుడు ప్రదీప్‌కి జీవితాంతం రుణపడి ఉంటాను. ఇది మైఖెల్‌గాడి కథ. బైరాన్‌పల్లి అనే ఊరిలోని వీరుల కథ. ఇంతమంచి కథలో భాగం కావడం అదృష్టం. కళా దర్శకుడు తోట తరణి, డీవోపీ మధి, సంగీత దర్శకుడు మిక్కీ.జె మేయర్ వంటి దిగ్గజ టెక్నీషియన్స్ పనిచేశారీ సినిమాకు. వైజయంతీ సంస్థలో పనిచేసినందుకు గర్విస్తున్నా.

మా నాన్న ఐడెంటిటీనే నా ఐడెంటిటీ. ఆయన వల్లే ఇక్కడ ఉన్నా. చరణ్ అన్న ఈ వేడుకకు రావడంతో వేడుకకు నిండుదనం వచ్చింది.' అని ఆనందం వెలిబుచ్చారు. రోషన్ లుక్, ప్రదీప్ కథ, వైజయంతీ మేకింగ్ వాల్యూస్ ఈ సినిమాను నెక్స్ట్ లెవల్లో నిలబెట్టాయని ప్రముఖ దర్శకుడు నాగ్‌అశ్విన్ అభిప్రాయపడ్డారు. ఇంకా కథానాయిక అనస్వర రాజన్, సీనియర్ నటుడు శ్రీకాంత్, నిర్మాత సి.అశ్వనీదత్, జెమినీకిరణ్, చిత్రబృందం పాల్గొన్నారు.

Printed and Published, Editor & Owned by **MOTHE RAGHU THIRUPATHI REDDY**, Printed at Hamara Warangal Printers and Graphics, # 25-8-182, Babuji Nagar, Kazipet, Warangal, Telangana - 506003.
Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500 039. **Cell: 9391 544 889**. **PRGI No: TGTEL/25/A0314**. email: **jayabherinews@gmail.com, www.jayabheridaily.com**